(భారత ప్రభుత్వ గెజెట్, ఎక్స్‌ట్రా ఆర్డినరీ, పార్ట్-2, సెక్షన్ 3లో ప్రచురితం)

# భారత ప్రభుత్వం
# పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ

## నోటిఫికేషన్

**న్యూఢిల్లీ, 28 మార్చి, 2016.**

G.S.R. 343(E) – భారత ప్రభుత్వ గత పర్యావరణ, అడవుల మంత్రిత్వశాఖ వైడ్ నోటిఫికేషన్ నెం. S.O. 630 (E) ద్వారా ప్రచురించిన బయో – మెడికల్ వ్యర్థాల (యాజమాన్యం & నియంత్రణ) నిబంధనలు, దేశంలో ఉత్పత్తి అయ్యే బయో – మెడికల్ వ్యర్థాల యాజమాన్యానికి సంబంధించి రెగ్యులేటరీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించినందున;

ఆ నిబంధనలను పటిష్టంగా అమలు పరిచేందుగ్గానూ, బయో-మెడికల్ వ్యర్థాలను పర్యావరణహిత పద్ధతుల్లో సేకరించడానికి, వేరు పర్చడానికి, శుద్ధి చేయడానికి, ప్రక్షాళన చేయడానికీ, తద్వారా బయో మెడికల్ వ్యర్థాల ఉత్పత్తినీ, పర్యావరణంపై వాటి ప్రభావాన్నీ తగ్గించేదుగ్గాను కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత నిబంధనలను సమీక్షించినందున;

పర్యావరణ (పరిరక్షణ) యాక్ట్, 1986 (29 ఆఫ్ 1986)లోని సెక్షన్లు 6, 8, 25ల ద్వారా సంక్రమించిన అధికారాలతో కేంద్ర ప్రభుత్వం వైడ్ నెం. G.S.R. 450 (E), 3 జూన్ 2015న గెజెట్‌లో డ్రాఫ్ట్ నిబంధనలను ప్రచురిస్తూ అరవై రోజుల్లోగా ఆక్షేపణలు, సూచనలు అందించాల్సిందిగా ప్రజలను కోరినందున;

నోటిఫికేషన్ వున్న గెజెట్ కాఫీలను ప్రజలకు అందుబాటులో వుంచినందున, సదరు గెజెట్ కాపీలను 3 జూన్, 2015 నాడు ప్రజలకు అందించినందున;

పై డ్రాఫ్ట్ నిబంధనలకు సంబంధించి ఫిర్యాదులు, ఆక్షేపణలు కాల పరిమితిలోగా ప్రజల నుండి కేంద్ర ప్రభుత్వం అందుకున్నందునా;

పర్యావరణ (పరిరక్షణ) యాక్టు, 1986 (29 ఆఫ్ 1986)లోని సెక్షన్లు 6, 8, 25ల ద్వారా సంక్రమించిన అధికారాలతోనూ, బయో మెడికల్ వ్యర్థాల (యాజమాన్యం & నియంత్రణ) నిబంధనలు, 1998ని రద్దు చేస్తూ ....... ముందు జరిగిన పనులు, జరగకుండా ఆగిన పనులను మినహాయించి కేంద్ర ప్రభుత్వం దిగువ నుదహరించిన నిబంధనలను రూపొందిస్తున్నది:-

**1. సంక్షిప్త నామం, ప్రారంభం:** (1) ఈ నిబంధనలు బయో-మెడికల్ వ్యర్థాల యాజమాన్య నిబంధనలు 2016గా పిలువబడతాయి. (2) అధికారిక గెజెట్ ప్రచురించిన తేది నుండి ఇవి అమలులోకి వస్తాయి.

**2. ఎక్కడ వర్తిస్తాయి.**

1) ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినిక్‌లు, దవాఖానాలు, పశువైద్య శాలలు, జంతు సంరక్షణాలయాలు, పాథలాజికల్ లాబోరేటరీలు, బ్లడ్ బ్యాంకులు, ఆయుష్ ఆసుపత్రులు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంటులు, పరిశోధన లేదా విద్యాసంస్థలు, హెల్త్‌క్యాంపులు, మెడికల్/సర్జికల్ క్యాంపులు, వాక్సినేషన్ క్యాంపులు, రక్తదాన శిబిరాలు, పాఠశాలల్లోని ప్రథమ చికిత్స గదులు, ఫోరెన్సిక్ లాబ్‌లు, రీసెర్చి లాబ్‌ల నుండి ఏ రూపంలో వున్న బయో-మెడికల్ వ్యర్థాలను గానీ ఉత్పత్తి చేస్తున్న, సేకరిస్తున్న, అందుకుంటున్న,

నిల్వచేస్తున్న, రవాణా చేస్తున్న, శుద్ధి చేస్తున్న, పారబోస్తున్న లేదా నియంత్రిస్తున్న వ్యక్తులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.

**2. వీటికి వర్తించవు:–**

ఎ) అటామిక్ ఎనర్జీ యాక్టు, 1962 (33 ఆఫ్ 1962) కింద పొందుపరిచిన రేడియోధార్మిక వ్యర్థాలు, అందుకు సంబంధించిన నియమ నిబంధనలు

బి) ప్రమాదకర రసాయనాల ఉత్పత్తి, నిల్వ, దిగుమతి నిబంధనలు, 1989 కింది రసాయనాలు, మరియు అందుకు సంబంధించిన యాక్టు.

సి) మున్సిపల్ సాలిడ్ వేస్ట్ (యాజమాన్యం & నియంత్రణ) రూల్స్, 2000, సంబంధిత చట్టం కిందకు వచ్చే ఘన వ్యర్థాలు.

డి) బ్యాటరీస్ (మేనేజ్‌మెంట్ & హాండ్లింగ్) రూల్స్, 2001 చట్టం కిందికి వచ్చే లెడ్ యాసిడ్ బ్యాటరీలు

ఇ) ప్రమాదకర వ్యర్థాలు (యాజమాన్యం, నియంత్రణ, సరిహద్దులు దాటించడం) రూల్స్ 2008, చట్టం కింది హానికారక వ్యర్థాలు.

ఎఫ్) ఇ–వేస్ట్ (మేనేజ్‌మెంట్ & హాండ్లింగ్) రూల్స్, 2011 చట్టం కింది వ్యర్థాలు.

జి) “మాన్యుఫాక్చర్, యూజ్, ఇంపోర్ట్, ఎక్స్‌పోర్ట్, స్టోరేజి ఆఫ్ హజార్డస్ మైక్రో – ఆర్గానిజమ్స్, జెనెటికల్లీ ఇంజనీర్డ్ మైక్రో ఆర్గానిజమ్స్ ఆర్ సెల్స్, రూల్స్ 1989”, చట్టం కిందకు వచ్చే ప్రమాదకర సూక్ష్మక్రిములు, జన్యు ఇంజనీరింగ్ ఫలితంగా వచ్చు సూక్ష్మజీవులు, కణాలు.

**3. నిర్వచనాలు:** సందర్భం మరోటి అయితే తప్ప, ఈ రూల్స్‌కు అర్థం:–

ఎ) ‘యాక్టు’ (చట్టం) అనగా పర్యావరణ (పరిరక్షణ) చట్టం, 1986 (29 ఆఫ్ 1986);

బి) జంతు సంరక్షణాలయం (యూనిమల్ హౌజ్) అనగా ప్రయోగాల కోసం లేదా పరీక్షల కోసం జంతువులను పెంచి పోషించే సంస్థలు.

సి) ‘ఆథరైజేషన్’ (అధికారమివ్వడం) అనగా నియమ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం బయో – మెడికల్ వ్యర్థాలను ఉత్పత్తి చేయడానికి, సేకరించడానికి, అందుకోవడానికి, నిల్వ చేయడానికి, రవాణా చేయడానికి, శుద్ధి చేయడానికి, ట్రీట్ చేయడానికి, పారవేయడానికి, లేదా నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం లేదా సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రూల్స్ ప్రకారం అనుమతి మంజూరు చేయడం.

డి) ‘అధీకృతమైన వ్యక్తి’ అనగా కేంద్ర ప్రభుత్వ లేదా కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు నియమ నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వ్యర్థాలను ఉత్పత్తి చేయడానికి, సేకరించడానికి, అందుకోవడానికి, నిల్వ చేయడానికి, రవాణా చేయడానికి, శుద్ధి లేదా ట్రీట్ చేయడానికి, పారబోయడానికి లేదా నియంత్రించడానికి అనుమతి ఇవ్వబడిన సంస్థ యజమాని లేదా ఆపరేటర్.

ఇ) ‘బయోలాజికల్’ అనగా రోగనిదానం, ఇమ్యూనైజేషన్ లేదా మనుషుల / జంతువుల చికిత్స కోసం లేదా పరిశోధన

కార్యక్రమాల నిమిత్తం జరిపే ప్రాణులు, సూక్ష్మజీవులపై ప్రయోగాల వల్ల లేదా మోటాబాలిజం, జీవరసాయన చర్యల వల్ల ఉత్పన్నమయ్యేవి.

ఎఫ్) 'బయో–మెడికల్ వ్యర్థాలు' అనగా మనుషుల, పశవుల, డయాగ్నోసిస్, చికిత్స లేదా ఇమ్యూనైజేషన్ వల్ల గానీ, పరిశోధన కార్యక్రమాల మూలంగా గానీ, హెల్త్ క్యాంపుల్లో పరీక్షల వల్ల గానీ వెలువడే వ్యర్థాలు (ఈ నిబంధనలకు అనుబంధంగా ఇచ్చిన షెడ్యూల్ – 1 లోని క్యాటగిరీలతో సహా)

జి) 'బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంట్ మరియు దూరంగా తరలించె (డిస్పోజబుల్ ఫెసిలిటీ) కేంద్రం 'సౌకర్యం' అనగా ఎక్కడైతే బయో–మెడికల్ వ్యర్థాల ట్రీట్‌మెంటు, పారబోత లేదా ట్రీటుమెంటు, తరలింపుల పర్యావసానంగా జరిగే ప్రక్రియలు చేపట్టే స్థానం; సాధారణ బయో–మెడికల్ వ్యర్థాలను శుద్ధి చేసే స్థానాలలో సహా.

హెచ్)'ఫారం' అనగా, ఈ నిబంధనలకు అనుబంధంగా తగిలించిన నమూనా పత్రం.

ఐ) బయో–మెడికల్ వ్యర్థాలకు సంబంధించి 'నియంత్రణ (హాండ్లింగ్) అనగా ఆ వ్యర్థాల ఉత్పాదన, వేరుపరచడం, విభజించడం, సేకరించడం, ఉపయోగించడం, నిల్వ చేయడం, ప్యాకేజింగ్, లోడింగ్, రవాణా చేయడం, అన్‌లోడింగ్, శుద్ధి చేయడం, ట్రీట్ చేయడం, నాశనం చేయడం, మార్చడం లేదా అమ్మకానికి పెట్టడం, వేరే చోటుకి తరలించడం, దూరంగా పారబోయడం... వంటివి.

జె) 'హెల్త్‌కేర్ ఫెసిలిటీ' అనగా ఎక్కడైతే ఆరోగ్య చికిత్స విధానం, పరిమాణంతో సంబంధం లేకుండా మనుషులకు, జంతువులకు డయాగ్నోసిస్, ట్రీట్‌మెంట్, ఇమ్యూనైజేషన్ సౌకర్యం, అందుకు సంబంధించిన పరిశోధన ఉంటుందో ఆ ప్రదేశం.

కె) 'మేజర్ యాక్సిడెంట్' అనగా అధిక సంఖ్యాక ప్రజలకు హాని కలిగించే బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణలో సంభవించే ప్రమాదం; బయో–మెడికల్ వ్యర్థాలను మోసుకెళ్ళే ట్రక్కు బోల్తా పడటం, నీటి తావుల్లోకి ప్రమాదవశాత్తు బయో–మెడికల్ వ్యర్థాలు విడుదలకావడం... మొ॥వి. (సూది గుచ్చుకుంటే అయ్యే గాయాలు, పాదరసం తొణికిపోవడం లాంటివి మాత్రం కావు).

ఎల్) 'యాజమాన్యం' అనగా ప్రజారోగ్యం పర్యావరణం దుష్ప్రభావానికిలోను కాని రీతిలో బయో–మెడికల్ వ్యర్థాలను నియంత్రించే విధివిధానాలు.

ఎమ్) 'అనుభవదారు (అక్కుపయర్)' అనగా ఆసుపత్రి, నర్సింగ్ హెూం, క్లినిక్, దవాఖాన, జంతు సంరక్షణ శాల, పశు వైద్యశాల, పాథాలజికల్ లాబోరేటరీ, బ్లడ్ బ్యాంకు, ఆరోగ్య కేంద్రం, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంటు... తదితర సంస్థలు, కేంద్రాలు – అవి ఏరకమైన వైద్యవిధానం అవలంబించేవైనా, ఏ పేరులో నడిచేవైనా – ఎవరి పాలనా నియంత్రణలో పని చేస్తాయో ఆ వ్యక్తి.

ఎన్) 'ఉమ్మడి బయో – మెడికల్ వ్యర్థాల ట్రీట్‌మెంట్ కేంద్ర యజమాని' అనగా ఏ రూపంలో వున్న బయో – మెడికల్ వ్యర్థాలనైనా సేకరించేందుకు, అందుకునేందుకు, నిల్వ చేసేందుకు, రవాణా చేసేందుకు, శుద్ధి చేసేందుకు బయటికి తరలించేందుకు, నియంత్రించేందుకు ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు ఫెసిలిటీ (CBMWTF) ని అజమాయిషి చేసే వ్యక్తి.

ఓ) 'ప్రిస్క్రైబ్‌డ్ అథారిటీ' (నిర్దేశిత అధికారి) అనగా రాష్ట్రానికి స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, కేంద్రపాలిత ప్రాంతానికి పొల్యూషన్ కంట్రోల్ కమిటీలు.

పి) 'షెడ్యూల్' అనగా ఈ నిబంధనలకు జోడించిన షెడ్యూల్.

4. **అనుభవరాయ విధులు:** ప్రతి అనుభవదారు కింద పేర్కొన్న విధులు నిర్వర్తించాలి -

ఎ) ఈ నిబంధనలకు అనుగుణంగానూ, ప్రజారోగ్యానికి, పర్యావరణానికి హాని కలగని రీతిలోనూ బయో-మెడికల్ వ్యర్థాలను నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

బి) షెడ్యూల్-1లో నిర్దేశించిన విధంగా, వివిధ రంగుల బ్యాగుల్లో లేదా డబ్బాల్లో బయో-మెడికల్ వ్యర్థాలను నింపి వాటిని సురక్షితమైన, భద్రమైన, గాలి ఆడే ప్రదేశాల్లో నిల్వ చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలి; పునర్వినియోగ పదార్థాలు దుర్వినియోగపడుకుండానూ, మరొకరు తీసుకుపోకుండానూ లేదా జంతువులు వాటిని పడదోయకుండానూ చూడాలి; బయో-మెడికల్ వ్యర్థాలను అవి నిల్వ ఉంచిన ప్రదేశం నుండి నేరుగా నిర్దేశించిన నియమాల ప్రకారం ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీట్‌మెంటు కేంద్రానికి లేదా తగు విధానంగా శుద్ధి చేసేందుకు, పారబోసేందుకు షెడ్యూలు-1లో నిర్దేశించిన రీతిలో తరలించాలి.

సి) లాబోరేటరీ, మైక్రోబయలాజికల్ వ్యర్థాలను, బ్లడ్ శాంపిళ్ళను, బ్లడ్ బ్యాంకులను వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ లేదా నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం సైటు వద్దే డిసిన్‌ఫెక్షన్ లేదా స్టెరిలైజేషన్ ద్వారా ప్రాథమికంగా శుద్ధి చేసింతర్వాతనే అంతిమ విరగడ కోసం ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రానికి పంపించాలి.

డి) ఈ నియమాల నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి రెండు సంవత్సరాల లోపున క్లోరినేటెడ్ ప్లాస్టిక్ బ్యాగులు, చేతి తొడుగులు, బ్లడ్ బ్యాగులను వాడటం మానివేయాలి.

ఇ) బయో-మెడికల్ వ్యర్థాలకు భిన్నమైన ఘనవ్యర్థాలను కాలానుగుణంగా సవరించబడే చట్టాలు నిర్దేశించిన వ్యర్థ పదార్థాల యాజమాన్య నిబంధనలను అనుసరించి పారబోసేందుకు తరలించాలి.

ఎఫ్) మున్సిపల్ ఘన వ్యర్థాలతో ట్రీట్ చేసిన బయో-మెడికల్ వ్యర్థాలను కలపరాదు.

జి) బయో-మెడికల్ వ్యర్థాల నియంత్రణ పనిలో సంబంధం కలిగివున్న ఆరోగ్య కార్యకర్తలకు, ఇతర సిబ్బందికి మొదట్లోనే శిక్షణ ఇవ్వాలి. ఆ తర్వాత కనీసం సంవత్సరానికొక్కసారి తిరిగి శిక్షణ అందించాలి. నిర్వహించిన శిక్షణ కార్యక్రమాల వివరాలు, శిక్షణ తీసుకున్న సిబ్బంది సంఖ్య, శిక్షణ అసలే తీసుకోని సిబ్బంది సంఖ్య... ఈ వివరాలన్నీ వార్షిక నివేదికలో పొందుపర్చాలి.

హెచ్) బయో-మెడికల్ వ్యర్థాలను నియంత్రించే క్రమంలో సిబ్బందికి సోకే అవకాశమున్న హెపటైటిస్-బి, టెటానస్ వ్యాధుల నుండి రక్షణ కల్పించేందుకు ఆ క్షేత్రంలో సంబంధం వున్న అందరు ఆరోగ్య కార్యకర్తలకు, ఉద్యోగులకు ఇమ్యూనైజేషన్ వాక్సిన్లు ఇప్పించాలి. ఈ పని నేషనల్ ఇమ్యూనైజేషన్ పాలసీ నిర్దేశించిన విధంగా లేదా హెల్త్ & ఫ్యామిలీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ ప్రకటించే మార్గదర్శకాలకు అనుగుణంగా జరగాలి.

ఐ) ఈ నిబంధనల నోటిఫికేషన్ వెలువడిన తేది నుండి సంవత్సరంలోగా, నిలవవుంటున్న ప్రదేశం నుండి బయో-మెడికల్ వ్యర్థాలను బయటికి ఎందుకోసం పంపించినా ఆ బ్యాగులను, కంటెయినర్లకు బార్-కోడ్ సిస్టం రూపొందించాలి.

జె) ద్రవ రసాయనిక వ్యర్థాలను అవి వెలువడే చోటనే వేరు చేయాలి, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు ఉత్పత్తి చేసే ఇతర వ్యర్థాలలో అవి కలిసి పోకముందే వాటికి ప్రీ-ట్రీట్‌మెంట్ లేదా న్యూట్రలైజేషన్ చేయాలి.

కె) వాటర్ (ప్రివెన్షన్ & కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్) యాక్టు, 1974 (6 ఆఫ్ 1974) నిబంధనల ప్రకారం ద్రవ,

వ్యర్థాల ట్రీటుమెంటు, డిస్పోజల్ (విరగడ చేసుకోవడం) జరగాలి.

ఎల్) బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ క్షేత్రంతో సంబంధమున్న ఆరోగ్య కార్యకర్తలకు, ఇతర సిబ్బందికి వ్యక్తిగత రక్షణ పరికరాలు అందజేసి వారికి వృత్తిగత భాద్యత కల్పించాలి.

ఎమ్) బయో–మెడికల్ వ్యర్థాలలో పనిచేసే ఆరోగ్య కార్యకర్తలకు, సిబ్బందికి ఉద్యోగంలో చేర్చుకునేటప్పుడే ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి. తిరిగి సంవత్సరానికొకసారి పరీక్షలు నిర్వహిస్తూ తత్సంబంధిత రికార్డులో ఆ వివరాలు పొందుపర్చాలి.

ఎన్) బయో–మెడికల్ వ్యర్థాల యాజమాన్యపు దైనందిన రిజిస్టర్ రాస్తూ నవీకరించాలి; షెడ్యూల్–1 నిర్దేశిస్తున్న విధంగా నెలవారీ రికార్డును, వ్యర్థాల క్యాటగిరీ, కలర్ కోడింగ్‌తో సహా తమ వెబ్‌సైటులో ప్రకటించాలి.

ఓ) అగ్నిప్రమాదాలు, బయో–మెడికల్ వ్యర్థాలను తరలించే క్రమంలో సంభవించే ప్రేలుళ్లు, తీసుకున్న దిద్దుబాటు చర్యలు, సంబంధిత రికార్డులు (నిల్ రిపోర్టుతో సహా) ఫార్మ్–1లో నింపి, వార్షిక నివేదికతో జోడించి పై అధికారులకు అందజేయాలి.

పి) తమ వార్షిక నివేదికను వెబ్‌సైటులో పెట్టాలి. ఈ నిబంధనల నోటిఫికేషన్ వెలువడ్డ రెండు సంవత్సరాలలోగా ఆరోగ్య సంరక్షక సౌకర్యాలను ప్రదర్శించేందుకు సొంత వెబ్‌సైటును రూపొందించాలి.

క్యు) సంస్థ యజమాని (ఆపరేటర్) ఎవరైనా, అంగీకరించిన గడువులోపల బయో–మెడికల్ వ్యర్థాలను సేకరించకపోతే పై అధికారులను వెంటనే ఆ విషయం తెలియజేయాలి.

ఆర్) ప్రస్తుతమున్న కమిటీ ద్వారా, లేదా కొత్త కమిటీ ఏర్పర్చడం ద్వారా బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ కార్యక్రమాలను సమీక్షించేందుకు, పర్యవేక్షించేందుకు ఒక వ్యవస్థ రూపొందించుకోవాలి. ఆ కమిటీ 6 నెలలకొకసారి సమావేశం కావాలి. ఆ సమావేశపు మినిట్స్ రికార్డు చేసి వార్షిక నివేదికలో జోడించి నిర్దేశిత అధికారులకు పంపించాలి; 30 పడకలకన్నా తక్కువ వున్న ఆరోగ్య సంరక్షక కేంద్రాల్లో బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షించేందుకు అర్హతలతో కూడిన ఒక వ్యక్తిని నియమించాలి. సంబంధిత వివరాలన్నీ వార్షిక నివేదికలో పొందుపర్చాలి.

ఎస్) కాల్చిబూడిద చేసే, హైడ్రో లేదా ఆటోక్లేవింగ్ మొ॥న చర్యల వివరాలను అయిదేళ్ళ రికార్డుగా వుంచాలి.

టి) నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం దహన పరికరాలు (incinerators) బయో–మెడికల్ వ్యర్థాలను ట్రీటుచేసి, డిస్పోజ్ చేసేందుకుగాను వాటిని షెడ్యూల్–2 నిర్దేశాల కనుగుణంగా సెకండరీ ఛాంబర్, డియోక్సిన్, ఫరాన్స్‌ల్లో రిటెన్షన్ టైము మేరకు ఉంచాలి. ఈ పని నోటిఫికేషన్ ప్రకటించిన రెండేళ్లలోపున జరగాలి.

5. **ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు & డిస్పోజల్ కేంద్ర ఆపరేటర్ (యజమాని) విధులు:** ప్రతి ఆపరేటర్ దిగువ పేర్కొన్న విధులు నిర్వర్తించాలి:–

ఎ) కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల అనుసారం లేదా ఎప్పటికప్పుడు సెంట్రల్ సొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చే ఆదేశానుసారం – ప్రతి అనుభవదారు నుండి బయో–మెడికల్ వ్యర్థాలు సేకరించి, నియంత్రించి, శుద్ధి చేసి, తరలింపబడేలా ఆపరేటర్ అవసరమైన చర్యలు చేపట్టాలి.

బి) ఈ నిబంధనలు ఆదేశిస్తున్న ప్రకారం అనుభవదారులనుండి మెడికల్ వ్యర్థాలు సరైన సమయానికి సేకరించబడేలా చూడాలి.

సి) సంవత్సరం లోపున, బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణకు బార్–కోడింగ్, జియోపొజిషనింగ్ సిస్టంలను ఏర్పరచుకోవాలి.

డి) ఆదేశానుసారం బయో–మెడికల్ వ్యర్థాలను అప్పగించని అనుభవదారు గురించి సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలి.

ఇ) బయో–మెడికల్ వ్యర్థాల నిర్వహణలో సంబంధమున్న ఉద్యోగులందరికీ మొదట్లోనే శిక్షణ ఇవ్వాలి, కనీసం సంవత్సరానికొకసారి తిరిగి శిక్షణ నిర్వహించాలి.

ఎఫ్) బయో–మెడికల్ నిర్వహణకు సంబంధించిన శిక్షణలో అనుభవదారుకు సహకరించాలి.

జి) హెపటైటిస్–బి, టెటనస్ వంటి జబ్బులు అంటుకోకుండా వుండేందుకు బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ రంగంలో పని చేసే సిబ్బందికి చేర్చుకునేటప్పుడే తగిన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి, తిరిగి కనీసం సంవత్సరానికొక్కసారి నిర్వహించాలి. దీనికి సంబంధించి రికార్డులు భద్రపరచాలి.

హెచ్)సరైన వ్యక్తిగత పరిరక్షణ పరికరాలు సమకూర్చి బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ రంగంలో పని చేసేవారికి వ్యక్తిగత భద్రత కల్పించాలి.

ఐ) అగ్ని ప్రమాదాలు, బయో–మెడికల్ వ్యర్థాలను బట్వాడా చేసేటప్పుడు జరిగే ప్రేలుళ్ళు, తదనంతర దిద్దుబాటు చర్యలు, దానికి సంబంధించిన రికార్డులు, ఫార్మ్–1లోని నిల్ రిపోర్టుతో సహా వార్షిక రిపోర్టుకు జత పరచి సూచించిన అధికారులకు పంపించాలి.

జె) బ్యాచి, బరువును బట్టి ప్రతి ట్రీటుమెంటు  పరికరానికీ, ట్రీట్‌చేసిన వ్యర్థాల క్యాటగిరీలకు, ట్రీట్‌మెంట్ సైకిల్ తేది, కాలం, మొత్తం పనికి ఎన్నిగంటల సమయం పట్టిందీ – వివరాలతో ఒక లాగ్‌బుక్ నిర్వహించాలి.

కె) ట్రీటుమెంటుకోసం వ్యర్థాలను ఆపరేటర్‌కు అప్పగించే అనుభవదారుకు, ట్రీటుమెంటు తతంగం నిబంధనల ప్రకారం జరుగుతున్నదో లేదో చూసే అవకాశమివ్వాలి.

ఎల్) ఆథరైజేషన్, ట్రీటుమెంటు, వార్షిక రిపోర్టు... తదితర వివరాలు తమ వెబ్‌సైట్‌లో ప్రదర్శించాలి.

ఎమ్) వ్యర్థాలకు ఆటోక్లేవింగ్ / మైక్రోవేవింగ్ ట్రీటుమెంటు అయ్యాక, వాటిని శిథిలం / చిన్నాభిన్నం చేశాక, బయో–మెడికల్ వ్యర్థాల్లోని ప్లాస్టిక్, గ్లాసువంటి పునర్వినియోగ పదార్థాలను కాలుష్య నియంత్రణ బోర్డు లేదా కాలుష్య నియంత్రణ కమిటీ అనుమతి కలిగివున్న రీ సైక్లర్స్‌కు అప్పగించాలి.

ఎన్) అవసరమనుకుంటే క్లోరినేషన్ చేయని కలర్డ్ ప్లాస్టిక్ బ్యాగులను వెల నిర్ణయించి అనుభవదారుకు సరఫరా చేయాలి.

ఓ) ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాలు సెలవు దినాల్లో కూడా వ్యర్థాలను సేకరించేలా చూడాలి.

పి) కాల్చి బూడిద చేసే హైడ్రో లేదా ఆటోక్లేవింగ్ చర్యల అన్ని రికార్డులను 5 ఏళ్ల వరకు భద్రపరచాలి.

క్యు) నోటిఫికేషన్ వెలువడ్డ తేదీనుండి రెండేళ్లలోపున, ఇప్పుడున్న దహన పరికరాలు నిర్ణీత ప్రమాణాల ప్రకారం రిటెన్షన్ టైమును కలిగివుండేలా సెకండరీ చాంబర్, డియలక్సిన్, ఫరాన్స్‌ను నవీకరించాలి.

6. **సంబంధిత అధికారుల విధులు:** షెడ్యూల్–3లోని కాలమ్ (2)లో నిర్దేశించిన అధికారి కాలమ్ – (3)లో పేర్కొన్న విధులను నిబంధనల మేరకు నిర్వర్తించాలి.

7) **ట్రీటుమెంటు మరియు విరగడ:**

1) షెడ్యూల్-1లో నిర్దేశించిన విధంగా బయో-మెడికల్ వ్యర్థాలను ట్రీట్ చేసి బయటకు పారబోయాలి, ఆరోగ్య సంరక్షణ కేంద్రాలు, ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రాలు షెడ్యూల్-2లోని ప్రమాణాలు పాటించాలి.

2) షెడ్యూలు-1 ప్రమాణాల ప్రకారం వేరు చేసిన వ్యర్థాలను అనుభవదారు ట్రీటుమెంటు, శుద్ధి, అంతిమంగా పారబోయడానికి ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రానికి అందజేయాలి. తీవ్ర అంటురోగాలను ప్రబలజేసే వ్యర్థాలను ఆటోక్లేవ్/ మైక్రోవేవ్ పరికరాల్లో లాబొరేటరీ వారే ప్రీ-ట్రీట్ చేయాల్సి వుంటుంది.

3) 75 కి.మీ. లోపున ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రం వున్నట్టయితే ఏ అనుభవదారుగానీ ఆన్-సైట్ ట్రీటుమెంటు మరియు డిస్పోజల్ కేంద్రాన్ని నెలకొల్పుకోరాదు.

4) ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం సేవలు అందుబాటులో లేని సందర్భాల్లో మాత్రమే అనుభవదారులు తమ సొంత ఇన్సినరేటర్, ఆటోక్లేవ్ లేదా మైక్రోవేవ్, ష్రెడ్డర్ వంటి పరికరాలు నెలకొల్పుకుని, వాటితో పని తీసుకునే ముందర సంబంధిత పై అధికారుల నుండి ఆథరైజేషన్ తీసుకొని వుండాలి.

5) ఎవరైనా అనుభవదారుగానీ, ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్ర యజమాని గానీ బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటుకు షెడ్యూలు-1లో పేర్కొన్న పద్ధతులకు భిన్నమైన విధానాలు ప్రవేశపెట్టదలచుకుంటే వాటి ప్రమాణాలు, పని పరామితులు మంజూరు చేయించుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకోవాలి.

6) సబ్-రూల్(5)లో నిర్దేశించినట్టుగా విజ్ఞప్తి అందుకున్నాక కేంద్ర ప్రభుత్వం సదరు కొత్త టెక్నాలజీకి ప్రమాణాలు, పని పరిమితులు నిర్ధారించి కేంద్ర ప్రభుత్వ గెజిట్‌లో ప్రచురిస్తుంది.

7) ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్ర యజమాని బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కోసం అవసరమైన ఇన్సినరేటర్, ఆటోక్లేవ్, మైక్రోవేవ్, ష్రెడ్డర్ తదితర పరికరాలను, కలుషిత వ్యర్థ ద్రవాల (ఎఫ్లుయెంట్) శుద్ధిప్లాంటును ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవచ్చు.

8) ఈ నిబంధనల నోటిఫికేషన్ వెలువడుతున్న తేదీ నుండి రెండేళ్లలోగా అనుభవదార్లు నాన్-క్లోరినేటెడ్ ప్లాస్టిక్ బ్యాగుల వాడకాన్ని ఉపసంహరించుకోవాలి. ఆ తర్వాత బయో-మెడికల్ వ్యర్థాల నిల్వకు, రవాణాకు ప్లాస్టిక్ బ్యాగులు అసలే వాడకూడదు. ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రాల అనుభవదారుగానీ, ఆపరేటర్ గానీ ఆ ప్లాస్టిక్ ముక్కలను ఇన్సినరేటర్‌లో నాశనం చేయగూడదు, బయో-మెడికల్ వ్యర్థాలను నిల్వ చేసే, రవాణా చేసే బ్యాగులు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రమాణాల మేరకు వుండాలి. సదరు స్టాండర్డులు ప్రచురితమయ్యేదాకా, క్యారీబ్యాగులు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రూల్స్, 2011 ప్రమాణాల మేరకు కచ్చితంగా వుండాలి.

9) ఆటోక్లేవింగ్ మైక్రోవేవింగ్ జరిపాక, విచ్ఛిన్నం / ఛిన్నాభిన్నం చేశాక - ఏది అవసరమైతే అది పూర్తయ్యాక - బయో - మెడికల్ వ్యర్థాల్లోని ప్లాస్టిక్, గాజువంటి పునర్వినియోగ పదార్థాలను తగిన ఆథరైజేషన్ లేదా అధికారికంగా రిజిస్ట్రేషన్ అయి వున్న రీసైక్లర్లకు అందజేయాలి.

10) సబ్-రూల్ (9)లో నిర్దేశించిన పునర్వినియోగ పదార్థాల వేలం, అమ్మకం వివరాలకు సంబంధించిన రికార్డును ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ లేదా అనుభవదారు నిర్వహిస్తూ తమ వార్షిక నివేదికలో భాగంగా సంబంధిత పై అధికారులకు అందజేయాలి. సదరు రికార్డు అధికారులు తనిఖీ చేసేందుకు అందుబాటులో వుండాలి.

11) పాదరసం, సీసం సంబంధిత అన్ని వ్యర్థాల నియంత్రణ, నిర్మూలనం తత్సంబంధిత నిబంధనల మేరకు జరగాలి.

**8. వేరు పర్చడం, ప్యాకేజింగ్, రవాణా మరియు నిల్వచేయడం:**

1) ట్రీటుమెంటు జరపని బయో-మెడికల్ వ్యర్థాలను ఇతర వ్యర్థాలలో కలపరాదు.

2) బయో-మెడికల్ వ్యర్థాలను నిల్వచేసే, రవాణా చేసే, ట్రీటు చేసి పారవేసే ముందర షెడ్యూల్-1 నిబంధనల మేరకు కంటెయినర్లలో, లేదా బ్యాగుల్లో వేర్వేరుగా ఉంచాలి.

3) సబ్-రూల్(2)లో నిర్దేశించిన కంటేనర్లు, బ్యాగులకు షెడ్యూల్-4లో సూచించిన విధంగా లేబుల్ అంటించాలి.

4) సంవత్సరం గడువులోగా అనుభవదారు, ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రం బార్-కోడ్ మరియు గ్లోబల్ పొజిషనింగ్ సిస్టంను జతపరచాలి.

5) ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ అనుభవదారుని ప్రాంగణం నుండి సేకరించిన బయో మెడికల్ వ్యర్థాలను ఆఫ్-సైటుకు రవాణా చేసేందుకు షెడ్యూలు-4లోని పార్ట్-ఎ నిర్దేశించినట్టుగా తగిన లేబుల్ వున్న వాహనాలే ఉపయోగించాలి, వెంట షెడ్యూల్-4లోని పార్ట్-బి నిర్దేశించిన తగు సమాచారం వుండాలి.

6) బయో-మెడికల్ వ్యర్థాలను రవాణా చేసేందుకుపయోగించే వాహనాలు మోటార్ వెహికిల్ యాక్టు, 1988 (59 ఆఫ్ 1988) నిబంధనలకు తోడు స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లేదా పొల్యూషన్ కంట్రోల్ కమిటీల నియమాలకు, లేదా రోగాలు అంటించే వ్యర్థాల రవాణా రూల్స్‌కు విధేయంగా వుండాలి.

7) ట్రీట్ చేయని మానవ, జంతు దేహ సంబంధ వ్యర్థాలను, ఘనవ్యర్థాలను, బయో టెక్నాలజీ వ్యర్థాలను 48 గం॥లకు మించి నిల్వ వుంచరాదు. ఒకవేళ ఎక్కువ సమయం వరకు నిల్వ వుంచాల్సి వస్తే సదరు వ్యర్థపదార్థాలు మానవారోగ్యానికి, పర్యావరణానికి దుష్ప్రభావం కల్గించకుండా అనుభవదారు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, అందుకు కారణాలను సంబంధిత అధికారులను తెలియపర్చాలి.

8) మైక్రోబయోలాజికల్ వ్యర్థాలను, క్లినికల్ లాబ్ వ్యర్థాలను ప్యాక్ చేసి ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రానికి పంపించే ముందర వాటిని WHO మార్గదర్శకాలకు అనుగుణంగా లాగ్-6 వరకు స్టెరిలైజేషన్ లేదా లాగ్-4 వరకు డిసిన్‌ఫెక్షన్ పద్ధతిన ప్రీ-ట్రీట్ చేయాలి.

**9. సంబంధిత అధికారి (ప్రిస్క్రైబ్‌డ్ అథారిటి):**

1) ఈ నియమావళిలో పొందుపర్చిన అంశాలను అమలు చేయాల్సిన సంబంధిత అధికారి – రాష్ట్రంలో అయితే స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులు, కేంద్రపాలిత ప్రాంతాల్లో అయితే పొల్యూషన్ కంట్రోల్ కమిటీలు.

2) మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ కిందికి వచ్చే సాయుధ బలగాలకు చెందిన అన్ని ఆరోగ్య కేంద్రాలు – ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు, క్లినికులు, దవాఖానాలు, పశువైద్యశాలలు, జంతు సంరక్షణాలయాలు, పాథలాజికల్ లాబోరేటరీలు, బ్లడ్ బ్యాంకులకు సంబంధించి నిబంధనల్ని అమలు చేసే అధికారి డైరెక్టర్ జనరల్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్. ఈ అధికారి డిఫెన్స్ మినిస్ట్రీ నియంత్రణలోని పాలనా విభాగానికి చెందినవాడై వుంటాడు.

3) షెడ్యూల్-3 లో నిర్దేశించిన నిబంధనల మేరకు ఈ అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తారు.

**10. ఆథరైజేషన్ చేసే విధానం:**

పరిమాణంతో పని లేకుండా బయో-మెడికల్ వ్యర్థాలను నియంత్రించే ప్రతి అనుభవదారు లేదా ఆపరేటర్ ఫారం-2 ప్రకారం, సంబంధిత అధికారి, అనగా స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు / పొల్యూషన్ కంట్రోల్ కమిటీ (ఏవైతే అవి) కి ఆథరైజేషన్ కోసం విజ్ఞప్తి చేసుకోవాలి. సదరు అధికారి ఫారం-3లో ప్రొవిజనల్ ఆథరైజేషన్ మంజూరు చేస్తాడు. పడకల ఆరోగ్య కేంద్రానికి, ఉమ్మడి వ్యర్థాల ట్రీట్‌మెంటు కేంద్రం ఆపరేటర్‌కి లభించే పై ఆథరైజేషన్ ప్రమాణీకరణ, అనుమతుల ప్రమాణీకరణ ఏకకాలంలో జరగాలి.

1) పడకలు లేని ఆరోగ్య కేంద్ర అనుభవదారుకిచ్చే ఆథరైజేషన్ ఒకేసారి లభించేది; అవసరమైన డాక్యుమెంట్లతో సహా సరిగ్గా నింపిన అప్లికేషన్‌ను సంబంధిత అధికారి అందుకున్నాక 90 రోజుల్లోగా తిరస్కరించనట్లయితే ఆథరైజేషన్ మంజూరయినట్టుగానే భావించాలి.

2) ఆథరైజేషన్ ఒకవేళ రెన్యువల్ కాకపోయినా, కాన్సిల్ లేదా సస్పెండ్ అయినా అందుకు కారణాలను సంబంధిత అధికారి తెలియజేస్తాడు. ఆథరైజేషన్ తిరస్కరించే ముందర దరఖాస్తుదారు వాదనలు అధికారి వింటాడు.

3) ఆథరైజేషన్ కోసం అవసరమైన డాక్యుమెంట్లు జతచేసి సరిగ్గా నింపిన దరఖాస్తు అందుకున్న 90 రోజుల్లోగా అధికారి ఏ ధరఖాస్తునైనా పరిష్కరించాలి. అలా కానట్టయితే నిబంధనల మేరకు ఆథరైజేషన్ మంజూరయినట్టే లెక్క.

4) అంతకు ముందే ఆథరైజేషన్ మంజూరయిన బయో-మెడికల్ వ్యర్థాల ఉత్పత్తి, నియంత్రణ, ట్రీటుమెంటు, పారబోయడానికి సంబంధించి ఏమైనా మార్పులు చోటు చేసుకుంటే, సదరు మార్పు, సవరణల గురించి అనుభవదారు లేదా ఆపరేటర్ సంబంధిత పై అధికారికి తెలియపరుస్తూ ఆథరైజేషన్ షరతుల్లో సవరణలు కోరుతూ ఫారం-2లో తాజాగా దరఖాస్తు పెట్టుకోవాలి.

**11. అడ్వైజరీ కమిటీ:**

1) నిబంధనల అమలు తీరును పర్యవేక్షిస్తూ మార్పులు, చేర్పులు సూచించేందుకుగాను ప్రతి రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్రపాలిత ప్రాంత పాలనా వ్యవస్థ, తన కోసమంటూ ఒక అడ్వైజరీ కమిటీని హెల్త్ సెక్రెటరీ అధ్యక్షతన ఏర్పాటు చేసుకోవాలి. అడ్వైజరీ కమిటీలో రాష్ట్ర ప్రభుత్వ లేదా కేంద్రపాలిత ప్రాంత పాలనా వ్యవస్థ ఆరోగ్య, పర్యావరణ, పట్టణాభివృద్ధి, పశు సంవర్ధక, పశు వైద్య విజ్ఞాన శాఖల ప్రతినిధులూ, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేదా కాలుష్య నియంత్రణ కమిటీ, పట్టణ స్థానిక, స్థానిక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుండి ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం, ఇతర స్వచ్ఛంద సంస్థల నుండి ప్రతినిధులూ వుంటారు.

2) అయితే సబ్-రూల్ (1)లో అంశాలతో నిమిత్తం లేకుండా - రక్షణ మంత్రిత్వశాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఆఫ్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ అధ్యక్షతన అడ్వైజరీ కమిటీ (డిఫెన్స్)ని ఏర్పాటు చేయవచ్చు. ఈ కమిటీలో రక్షణ మంత్రిత్వ శాఖ, పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజి లేదా కమాండ్ హాస్పిటల్‌ల నుండి ప్రతినిధులు వుంటారు.

3) సబ్-రూల్ (1), (2) కింద ఏర్పాటయిన అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు నెలకొకసారి సమావేశమై, ఈ నియమ

నిబంధనలకు సంబంధించిన అంశాలు రాష్ట్రంలో, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ హెల్త్ కేర్ కేంద్రాల్లో ఎలా అమలవుతున్నాయో సమీక్ష జరుపుతుంది.

4) ఆరోగ్య, రక్షణ మంత్రిత్వ శాఖలు బయో-మెడికల్ వ్యర్థాల యాజమాన్యరంగంలో మంచి అనుభవమున్న ప్రతినిధులను ఇతర ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలనుండి కో-ఆప్ట్ చేసుకోవచ్చు.

**12. ఆరోగ్య కేంద్రాల్లో నిబంధనల అమలు తీరును పర్యవేక్షించడం:**

1) రాష్ట్ర హెల్త్ సెక్రెటరీలు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల ఛైర్మన్ లేదా మెంబర్ సెక్రటరీ ద్వారా పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ దేశంలో ఈ నియమ నిబంధనలు ఏ తీరున అమలవుతున్నాయో సమీక్షిస్తుంది. అవసరమనుకుంటే మంత్రిత్వ శాఖ బయో-మెడికల్ వ్యర్థాల నియంత్రణ రంగంలోని నిపుణులనూ ఆహ్వానిస్తుంది.

2) రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి ఈ నిబంధనల అమలును సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యవేక్షిస్తుంది.

3) రూల్ 11లోని సబ్-మాల్ (2) కింద నియామకమయిన అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు డైరెక్టర్ జనరల్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్‌కు ముందస్తుగా తెలియజేసి ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేయవచ్చు.

4) బయో-మెడికల్ వ్యర్థాలు ఉత్పాదన అయ్యే ఆరోగ్య కేంద్రాల్లో, ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాల్లో ఈ నిబంధనల్లోని అంశాలు ఎలా అమలవుతున్నాయో పర్యవేక్షించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్రపాలిత ప్రాంత పాలనా వ్యవస్థ జిల్లా కలెక్టర్ / జిల్లా మేజిస్ట్రేట్ / డిప్యూటీ కమిషనర్ / అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ అధ్యక్షతన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తుంది.

5) సబ్-రూల్ (4) కింద ఏర్పాటయిన జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఆరు నెలలకొకసారి తన రిపోర్టును రాష్ట్ర అడ్వైజరీ కమిటీకిస్తుంది. తదుపరి చర్యలు తీసుకునే నిమిత్తం రిపోర్టు కాపీని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లేదా పొల్యూషన్ కంట్రోల్ కమిటీకి పంపిస్తుంది.

6) జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలో డిస్ట్రిక్ట్ మెడికల్ ఆఫీసర్ / డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్‌తోపాటు, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు / పొల్యూషన్ కంట్రోల్ కమిటీ, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్టుమెంటు, స్థానిక సంస్థలు, మున్సిపల్ కార్పొరేషన్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం, బయో-మెడికల్ వ్యర్థాల యాజమాన్యం రంగంలో పని చేస్తున్న రిజిస్టర్డ్ ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు వుంటారు. అవసరమనుకుంటే ఈ కమిటీ ఇతర సభ్యులను, నిపుణులను కో-ఆప్ట్ చేసుకోవచ్చు. జిల్లా మెడికల్ ఆఫీసర్ ఈ కమిటీకి మెంబర్ సెక్రెటరీగా వ్యవహరిస్తారు.

**13. వార్షిక నివేదిక:**

1) ప్రతి అనుభవదారు లేదా ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ ప్రతి సంవత్సరం 30 జూన్‌లోగా వార్షిక నివేదకను ఫారం-4లో సంబంధిత అధికారికి పంపించాలి.

2) అందుకున్న సమాచారాన్ని సంబంధిత అధికారి క్రోగు చేసి, సమీక్షించి, విశ్లేషించి ప్రతి సంవత్సరం 31 జులై లోగా సెంట్రల్ – పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు పంపించాలి.

3) అలా అందిన సమాచారాన్ని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సమీక్షించి, విశ్లేషించి తన సలహాలు, సూచనలు జత చేసి పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు ప్రతి సంవత్సరం 31 ఆగస్టు లోగా పంపించాలి.

4) అనుభవదారుల, రాష్ట్ర, కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల వెబ్‌సైట్లలో ఈ వార్షిక నివేదిక ఆన్‌లైన్‌లో అందుబాటులో వుండాలి.

**14. రికార్డుల నిర్వహణ:**

1) ఈ నియమ నిబంధనలు నిర్దేశిస్తున్న విధంగా, కేంద్ర ప్రభుత్వం, సంబంధిత అధికారి, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఆదేశాలకు అనుగుణంగా, ఆథరైజ్‌డ్ చేయబడిన ప్రతి వ్యక్తి బయో-మెడికల్ వ్యర్థాల ఉత్పత్తి, సేకరణ, స్వీకరణ, నిల్వ, రవాణా, ట్రీటుమెంటు, తరలింపు, ఇంకా ఇతర రకాల నియంత్రణల రికార్డును 5 ఏళ్లవరకు నిర్వహించాలి.

2) అన్ని రికార్డులు సంబంధిత అధికారి, పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ తనిఖీకి, ధ్రువీకరణకు అనువుగా వుండాలి.

**15. ప్రమాదాల రిపోర్టింగ్:**

1) బయో మెడికల్ వ్యర్థాలను నియంత్రించే సమయంలో ఏదైనా సంస్థలో, కేంద్రంలో లేదా సైటులో ఏ ప్రమాదం జరిగినా ఆ విషయం సంబంధిత అధికారికి తెలియజేస్తూ, తీసుకున్న దిద్దుబాటు చర్యలను ఫారం-1 లో వివరిస్తూ 24 గం॥లోపుగా నివేదిక ఇవ్వాలి.

2) రూల్-13 ననుసరించి అనుభవదారు, ఏ ఇతర ప్రమాదం జరిగినా తను తీసుకున్న దిద్దుబాటు చర్యల వివరాలతో సహా వార్షిక నివేదికలో పొందుపరచాలి.

**16. అప్పీలు:**

1) ఈ నిబంధనలనుసరించి సంబంధిత అధికారి ఇచ్చే ఉత్తర్వు వల్ల ఎవరైనా తనకు నష్టం కలుగుతున్నదని భావించినట్లయితే ఉత్తర్వు అందిన 30 రోజుల్లోగా ఫారం-5 ద్వారా రాష్ట్ర ప్రభుత్వ / కేంద్రపాలిత ప్రాంత పాలన వ్యవస్థ సెక్రెటరీ (పర్యావరణం)కి ఆ వ్యక్తి ఫిర్యాదు చేసుకోవచ్చు.

2) ఈ నిబంధనలనుసరించి డైరెక్టర్ జనరల్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ ఇచ్చే ఉత్తర్వు వల్ల ఎవరైనా నష్టపోతున్నట్టు భావిస్తే, ఉత్తర్వు అందిన 30 రోజుల్లోపున ఆ వ్యక్తి ఫారం-5 ద్వారా సెక్రెటరీ పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు చేయవచ్చు.

3) సబ్ – పారా (1), (2)లో ఏది వర్తిస్తే అది, ప్రస్తావించిన అధికారి, బాధిత వ్యక్తి సకాలంలో ఫిర్యాదు చేయడానికి సహేతుకమైన కారణాలు అడ్డు వచ్చాయని సమాధానపడితే 30 రోజుల గడువు తర్వాత కూడా ఫిర్యాదును పరిశీలించవచ్చు.

4) ఫిర్యాదు ఇచ్చిన 90 రోజుల్లోగా దాన్ని పరిష్కరించాలి.

**17. ఉమ్మడి బయో-మెడికల్ ట్రీటుమెంటు, నిర్మూలన కేంద్రం సైటు:**

1) ఈ నిబంధనావళిలోని రూల్-5ను ఉల్లంఘించకుండా ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం కోసం తగిన సైటు ఇచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రపాలిత ప్రాంత పాలన వ్యవస్థలోని లాండ్ అసైన్‌మెంటు శాఖదే.

2) అలాంటి కేంద్రం స్థాపించేందుకు తగిన సైటు ఎంపిక, పర్యావరణ, అటవీ, వాతావరణమార్పుల మంత్రిత్వ శాఖ / కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు మార్గదర్శకాల ననుసరించి సంబంధిత అధికారులతో సంప్రదించాకనే జరగాలి.

**18. అనుభవదారు, కేంద్రం ఆపరేటర్ బరువు బాధ్యతలు:**

1) బయో–మెడికల్ వ్యర్థాల అపసవ్య నియంత్రణ పద్ధతుల వల్ల ప్రజలకు, పర్యావరణానికి హాని జరిగితే అందుకు అనుభవదారు లేదా ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రం ఆపరేటర్ పూర్తి బాధ్యత వహించాలి.

2) యాక్టులోని సెక్షన్లు 5 మరియు 15 కింద నియమాల ఉల్లంఘనకు పాల్పడే అనుభవాదారు లేదా ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రం ఆపరేటర్ పై చర్యలు తీసుకునే అవకాశముంది.

## షెడ్యూల్–1
## (రూల్స్ 3 (ఇ), 4 (6), 7(1), 7(2), 7(5), 7(6) మరియు 8(2) చూడండి)
## పార్ట్–1

**బయో–మెడికల్ వ్యర్థాల రకాలు, వాటి విభజన, సేకరణ, ట్రీటుమెంటు శుద్ధి, బయటికి తరలించే పద్ధతులు:**

| క్యాటగిరి | వ్యర్థం రకం | వాడాల్సిన బ్యాగు కంటెయినర్ రకం | ట్రీటుమెంటు మరియు విరగడ చేసుకునే పద్ధతులు |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| పసుపు | **ఎ) మానవ దేహ సంబంధ వ్యర్థాలు:**<br>మానవ కణజాలం, శరీర అవయవాలు – (సవరించబడే మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 ననుసరించి) | నాన్–క్లోరినేటెడ్ పసుపురంగు బ్యాగులు | కాల్చిబూడిద చేయడం లేదా ప్లాస్మా పైరోవైసిస్ లేదా లోతుగా పాతిపెట్టడం |
| | **బి) జంతు దేహ సంబంధ వ్యర్థాలు:**<br>ప్రయోగాలకు వాడిన జంతు కళేబరాలు అవయవాలు, శరీర ఖండాలు, కణుతులు – పశు వైద్యశాలల్లో కాలేజిల్లో, జంతు కేంద్రాల్లో ప్రయోగాల సమయంలో ఉత్పన్నమయ్యే వ్యర్థాలతో సహా | | |
| | **సి) ఘన వ్యర్థాలు:**<br>రక్తం అంటుకున్న వస్తువులు, డ్రెస్సింగులు, | | కాల్చి బూడి చేయడం, ప్లాస్మా పైరోలైసిస్ / లోతుగా పాతిపెట్టడం. పై సౌకర్యాలు లేనప్పుడు ఆటో క్లేవింగ్, లేదా మైక్రోవేవింగ్ / |

| | | | |
|---|---|---|---|
| | ప్లాస్టర్ ఉండలు, కాటన్ ఉండలు, రక్తం మరకలు, రక్తసంబంధ మలినాలు వంటి శారీరక ద్రవాలు | | హైడ్రో క్లేనింగ్ – పిమ్మట శిథిలం లేదా విచ్ఛిన్నం చేసి, లేదా స్టెరిలైజేషన్, ష్రెడ్డింగ్ కలిపి చేయడం. ట్రీటు చేసిన వ్యర్థాలను ఎనర్జీ రికవరీ కోసం పంపించాలి. |
| | **డి) కాలవధి దాటిన/ పారేయాల్సిన మందులు:** యాంటీ – బయోటిక్స్, సైటోటాక్సిక్ డ్రగ్స్‌తో సహా వాటితో కలుషితమైన అన్ని వస్తువులు – గాజు లేదా ప్లాస్టిక్ ఆంపుల్స్, వియల్స్ వంటి ఫార్మాస్యూటికల్ వ్యర్థాలన్నీ, | పసుపు రంగులోని నాన్–క్లోరినేటెడ్ ప్లాస్టిక్ లేదా బ్యాగులు లేదా కంటైనర్లు | కాలావధి దాటిన సైటోటాక్సిక్ డ్రగ్స్, సైటో టాక్సిక్ డ్రగ్స్‌తో కలుషితమైన పదార్థా లను తయారీదారుకు లేదా సరఫరాదారుకు పంపాలి; బయో మెడికల్ / హానికారక వ్యర్థాలను ట్రీటుమెంటు, నిల్వ, నిర్మూలన కేంద్రంకి పంపాలి. వీటిని $>1200^{O}C$ దగ్గర కాల్చి బూడిద చేస్తారు. లేదా ఎన్‌కాప్స్యులేషన్ / ప్లాస్మా పైరోలైసిస్ $>1200^{O}C$ ఉష్ణోగ్రత వద్ద చేసేయాలి.<br><br>వాడని మందులన్నింటినీ ఉత్పత్తిదారుకు తిరిగి పంపి కాల్చి బూడిద చేయించాలి. |
| | **ఇ) రసాయనిక వ్యర్థాలు:** బయోలాజికల్ ప్రయోగాల్లో వాడిన రసాయనిక పదార్థాలు, వాడేసిన, నిరుపయోగంగా పడివున్న డిసిన్‌ఫెక్టంట్లు | పసుపు రంగు కంటైనర్లు లేదా నాన్–క్లోరినేటెడ్ ప్లాస్టిక్ బ్యాగులు | హానికారక వ్యర్థాల ట్రీటుమెంటు, నిల్వ, నిర్మూలన కేంద్రానికి పంపి కాల్చి బూడిద చేయించాలి లేదా ప్లాస్మా పైరోలిసిస్ / ఎన్‌కాప్సులేషన్ జరిపించాలి. |
| | **ఎఫ్) రసాయనిక ద్రవ వ్యర్థాలు:** బయోలాజికల్ ఉత్పత్తుల్లో రసాయనాలు వాడినందున వచ్చే ద్రవవ్యర్థాలు, పారేయాల్సిన డిసిన్‌ఫెక్టాంట్లు, సిల్వర్ ఎక్స్‌రే ఫిల్ము డెవలపింగ్ లిక్విడ్స్, వాడని ఫార్మాలిన్ కలుషిత స్రావాలు, శారీరక విసర్జితాలు, ఫ్లోర్‌క్లీనింగ్, డిసిన్‌ఫెక్టింగ్ చర్యల, లాబోరేటరీల ద్రవ పదార్థాలు. | ఎఫ్లుయెంట్ ట్రీటుమెంటు వ్యవస్థకు వెళ్ళే ప్రత్యేకమైన సేకరణ పద్ధతి. | మూలస్థానం వాళ్ళే సేకరించిన రసాయనిక ద్రవ వ్యర్థాలను వేరే నీటి వ్యర్థాలతో కలిసే ముందు ట్రీట్ చేయాలి. మిశ్రమ వ్యర్థాల డిస్చార్జి షెడ్యూల్–3లో సూచించిన నియమాల ననుసరించి వుండాలి. |

| | | | |
|---|---|---|---|
| | **జి) రక్తం, శరీర స్రావాలు అంటిన పనికి రాని లినెన్, పరుపులు, బెడ్డింగులు** | పసుపురంగులోని నాన్ - క్లోరినేటెడ్ ప్లాస్టిక్ బ్యాగులు లేదా అనువైన ప్యాకింగ్ పదార్థాలు | నాన్–క్లోరినేటెడ్ రసాయనిక డిసిన్‌ఫెక్షన్, పిమ్మట కాల్చి బూడిద చేయడం, ప్లాస్మా పైరోలిసిస్ చేయడం, లేదా ఎనర్జీ రికవరీకి పంపించడం. పై సౌకర్యాలు లేని సందర్భాల్లో శిథిలం, చిన్నాభిన్నం చేసి, స్టెరిలైజేషన్, ష్రెడ్డింగు జరపాలి. ట్రీటు చేసిన వ్యర్థాలను ఎనర్జీ రికవరీకైనా, ఇన్సినరేషన్ లేదా ప్లాస్మా పైరోల్సిస్‌కు పంపించాలి. |
| | **హెచ్) మైక్రోబయాలజీ, బయో - టెక్నాలజీ, ఇతర క్లినికల్ లాబోరేటరీ వ్యర్థాలు:** పారిశ్రామిక లాబోరేటరీల్లో బయలాజికల్ ఉత్పత్తుల పరి శోధనల్లో వాడిన బ్లడ్‌బ్యాగులు, లాబ్ కల్చర్లు, సూక్ష్మజీవుల స్టాకులు, నమూనాలు, మిగిలి పోయిన టాక్సీన్లు, కల్చర్ కోసం వాడిన డిష్‌లు, వస్తువులు, వాక్సీన్లు. | ఆటోక్లేవ్ సురక్షిత ప్లాస్టిక్ బ్యాగులు లేదా కంటైనర్లు | నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ లేదా WHO మార్గదర్శకాలననుసరించి స్టెరిలైజ్ చేసేందుకు నాన్–క్లోరినేటెడ్ రసాయనాలతో సైటుమీదే ప్రీ ట్రీట్ చేసిన పిమ్మట ఇన్సినరేషన్ |
| ఎరుపు | **కలుషిత వ్యర్థాలు పునర్విని యోగానికి అర్హమైనవి:** | ఎరుపు రంగు నాన్–క్లోరినేటెడ్ బ్యాగులు లేదా కంటైనర్లు | ఆటో క్లీనింగ్, మైక్రోవేవింగ్ / హైడ్రో క్లీనింగ్, తర్వాత శిథిలం, ఛిన్నాభిన్నం లేదా స్టెరిలైజేషన్ సహా ష్రెడ్డింగ్, ట్రీట్ చేసిన వ్యర్థాలను ఎనర్జీ రికవరీ కోసం అధీకృత రీ సైక్లర్‌కు పంపాలి. ప్లాస్టిక్ పరిశ్రమకు, లేదా ఫ్యుయెల్ ఆయిల్, డీజిల్ కేంద్రాలకు, లేదా రోడ్లు పోయడానికి పంపాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను గండ్లు పూడ్చేందుకు వాడకూడదు. |
| తెల్లని పారదర్శక రంగు | **పదునైన లోహపు వ్యర్థాలు:** సూదులు, సూదులున్న సిరింజిలు, బర్న్‌డ్ సూదులు, బ్లేడులు, స్కాల్పెల్స్... వంటివి వాడినవైనా, పారేయాల్సినవైనా, ఇవి మొన తేలిన లోహ వస్తువులు కాబట్టి గుచ్చుకుని గాయపరుస్తాయి. | చిరిగిపోవని, చిల్లులు, పడని, మార్చవీలు లేని కంటైనర్లు | ఆటో క్లేవింగ్, డ్రైహీట్ స్టెరిలైజేషన్ పిమ్మట శిథిలం, ఛిన్నాభిన్నాలు; మెటల్ కంటైనర్‌లో లేదా సిమెంటు కాంక్రీటులో ఎన్‌కాప్సులేషన్; ష్రెడ్డింగ్ – ఆటోక్లేవింగ్ తర్వాత (రాష్ట్ర కాలుష్య నివారణ మండలి కమిటీ అనుమతి వున్న) ఐరన్ ఫౌండ్రీలకు, సానిటరీ లాండ్ ఫిల్‌కు, కాంక్రీటు వ్యర్థాల షార్ప్ పిట్‌కు పంపించాలి. |

| | | | |
|---|---|---|---|
| నీలం | **ఎ) గ్లాస్‌వేర్:** మందుల వియల్స్, ఆంపూల్స్ (సైటో టాక్సిక్ వ్యర్థాలు అంటినవి తప్ప) తదితర గాజు కలుషితమైన శకలాలు | నీలిరంగుతో మార్కుచేసిన అట్టపెట్టెలు | డిసిన్‌ఫెక్షన్ (గాజు వస్తువులను డిటర్జెంటులోనూ, సోడియం హైపోక్లోరైట్‌లోనూ కడిగి నానబెట్టడం) లేదా ఆటోక్లేవింగ్ / మైక్రోవేవింగ్ / హైడ్రోక్లేవింగ్ చేసి రీసైక్లింగ్‌కు పంపించడం. |
| | **బి) శరీరంలో నాటే లోహ వస్తువులు** | నీలిరంగుతో మార్కు చేసిన అట్టపెట్టెలు | |

*** ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం లేని గ్రామీణ, సుదూర ప్రాంతాల్లో మాత్రమే వ్యర్థాలను లోతుగా పాతిపెట్టడానికి అనుమతి లభిస్తుంది. ఈ పని సంబంధిత అధికారి అనుమతితో షెడ్యూల్–3లో నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం జరగాలి. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చే మార్గదర్శకాల ననుసరించి పాతిపెట్టే స్థలాలు / కేంద్రాలు ఎంచుకోవాల్సి వుంటుంది.**

**పార్ట్ – 2**

1) బిఐఎస్ ప్రమాణాలు ప్రచురించాక, అన్ని ప్లాస్టిక్ బ్యాగులు వాటికి అనుగుణంగా వుండాలి. అప్పటిదాకా ప్రస్తుత ప్లాస్టిక్ వేస్ట్ మేనేజిమెంట్ రూల్స్ వర్తిస్తాయి.

2) షెడ్యూల్–3లో సూచించిన విధంగా, సూక్ష్మజీవుల నిర్మూలన కోసం 10% సోడియం హైపోక్లోరైట్, 30% రెసిడ్యువల్ క్లోరిన్ మిశ్రమ ద్రావణాన్ని 20 నిమిషాల కెమికల్ ట్రీటుమెంటుకు లేదా $Log_{10}4$ క్షయకరణ సామర్థ్యమున్న ఏదేని సమాన స్థానాలు కెమికల్ రెజెంటుని వాడాలి.

3) అనుమతి లేని పునర్వినియోగానికి వీల్లేకుండా వ్యర్థాల్ని శిథిలం, ఛిన్నాభిన్నం చేయాలి.

4) మైక్రో బయలాజికల్, లాబ్, తీవ్ర అంటువ్యాధుల్ని ప్రబలజేసే వ్యర్థాలకు తప్ప ఇతరాలకు ఇన్సినరేషన్‌కు ముందు కెమికల్ ప్రీ – ట్రీటుమెంటు ఉండదు.

5) హజార్డస్ వేస్ట్ (మేనేజ్‌మెంటు, హాండ్లింగ్ అండ్ ట్రాన్స్‌బౌండరీ మూవ్‌మెంట్స్) రూల్స్, 2008 నిర్దేశించిన పరిమితులను దాటి హానికర అంశాలు కాల్చిన బూడిద (బయో–మెడికల్ వ్యర్థాలను కాల్చినాక మిగిలే బూడిద)లో వున్నట్టయితే దాన్ని హానికర వ్యర్థాల ట్రీటుమెంటు, నిల్వ, విరగడ కేంద్రం ద్వారా పారబోయాలి.

6) వయేబిలిటీ గడువు దాటిన మృతపిండాలను (కాలానుగుణంగా సవరించే మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు, 1971 ప్రకారం) మానవ శరీర వ్యర్థాలుగానే పరిగణించాలి. అలాంటి వ్యర్థాలను పసుపురంగు బ్యాగులో ఉంచి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంటు ఇచ్చే అధికారిక మెడికల్ టర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ సర్టిఫికేటును జత చేసి ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు, డిస్పోజల్ కేంద్రపు ఆపరేటర్‌కు అప్పగించాలి.

7) సైటో టాక్సిక్ డ్రగ్ వియల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతిలేని వ్యక్తులకు ఇవ్వరాదు. ఒకే చోట నిర్మూలించేందుకు వీలుగా వాటిని తయారీ దారులకే తిరిగి పంపించాలి. మరొక పద్ధతి ఏమిటంటే కాల్చి బూడిద చేయడానికి ఉమ్మడి వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రానికి పంపించాలి. లేదా $>1200^{O}C$ దగ్గర ప్లాస్మా పైరోలైసిస్ చేయించాలి.

8) మిగిలిపోయిన, పారేయాల్సిన రసాయనిక వ్యర్థాలను, వాడేసిన, బయట పడేయాల్సిన డిసిన్‌ఫెక్టంటులను, రసాయనాల బురదను హానికర వ్యర్థాల ట్రీటుమెంటు, నిల్వ, డిస్పోజల్ కేంద్రానికి పంపించాలి.

9) సైటు మీదే ప్రీ-ట్రీట్ చేసే లాబోరేటరీ, మైక్రోబయాలజికల్ వ్యర్థాలను, బ్లడ్ శాంపిళ్ళను, బ్లడ్ బ్యాగులను WHO/ నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనేజేషన్ మార్గదర్శకాల ప్రకారం డిసిన్‌ఫెక్షన్ లేదా స్టెరిలైజేషన్ చేశాకనే ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రానికి పంపించాలి.

10) ఇన్-హౌజ్ ఇన్సినరేటర్ పెట్టుకోవడం కుదరదు. ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల కేంద్రం దరిదాపుల్లో లేకపోతే, రాష్ట్ర కాలుష్య నివారణ మండలి అనుమతి తీసుకొని అనుభవదారు ఇన్సినరేటర్ పెట్టుకోవచ్చు.

11) సిరింజిలను ధ్వంసం చేయాలి, సూదులను విచ్ఛిన్నం చేసి చిల్లులు పడని, మార్పులేని, చిరగని కంటైనర్లలో నిల్వచేయాలి. డిస్పోజల్ కేంద్రంతో అనుబంధం లేని చోట్ల అనుభవదారే నిర్దేశిత నియమానుసారం పదునైన వ్యర్థాలను స్టెరిలైజేషన్ చేసి నిర్మూలించాలి.

12) చికిత్సా సమయాల్లో ఇంటి వద్దే ఉత్పత్తి అయ్యే బయో-మెడికల్ వ్యర్థాలను వేరు చేసి, నియమానుసారం ప్రత్యేక సంచుల్లో లేదా కంటైనర్లలో నింపి మున్సిపల్ వ్యర్థాల సేకర్తలకివ్వాలి. పట్టణ స్థానిక సంస్థలు ఉమ్మడి బయో - మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రంతో సంంధం పెట్టుకోవాలి, ఆ వ్యర్థాలు మెటీరియల్ రికవరీ ఫెసిలిటీల నుంచి, ఇండ్లల్ల నుండి నేరుగా సేకరింపబడేలా, అంతిమంగా షెడ్యూల్‌లో నిర్దేశించిన నియమాల ప్రకారం నిర్మూలించబడేలా చూడాలి.

## షెడ్యూల్-2

**(రూల్స్ 4 ( , 7(1) మరియు 7(6) చూడండి)**

**బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు, నిర్మూలనా ప్రమాణాలు**

**1. కాల్చి బూడిద చేసేందుకు (ఇన్సినరేషన్) ప్రమాణాలు:**

అన్ని ఇన్సినరేటర్లు కింద పేర్కొన్న పని, వాయు విడుదల ప్రమాణాలు కలిగి వుండాలి:

**ఎ) పని ప్రమాణాలు:-**

1) (Combustion Efficiency - CE) దహనక్రియ సామర్థ్యం కనీసం 99.00 % వుండాలి.

2) దహన క్రియ సామర్థ్యాన్ని కింది విధంగా లెక్కగట్టాలి.

$$\text{దహన క్రియ సామర్థ్యం (CE)} = \frac{\% CO_2}{\% CO_2 + \% CO} \times 100$$

3) ఉష్ణోగ్రత ప్రైమరీ ఛాంబర్‌లో కనీసం $800^{O}C$, సెకండరీ ఛాంబర్‌లో కనీసం $1050^{O}C \pm 50^{O}C$ వుండాలి.

4) సెకండరీ ఛాంబర్‌లో వాయువు నిల్చివుండే సమయం కనీసం 2 సెకండ్లు.

బి.	వాయువు విడుదల (Emission) ప్రమాణాలు:

| క్ర. సంఖ్య. | పరామితి | ప్రమాణాలు | |
|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) |
| | | మరోలా ప్రస్తావిస్తే తప్ప గాఢతను క్రింది mg/NM$^3$కి పరిమితం చేయాలి. | మరోలా ప్రస్తావిస్తే తప్ప శాంప్లింగ్ సమయం నిమిషాల్లో |
| 1. | దుమ్ము, ధూళికణాలు | 50 | 30 నిమిషాలు లేదా 1NM$^3$ శాంపిల్ వాల్యూం ఏది ఎక్కువైతుంది. |
| 2. | నైట్రోజన్ ఆక్సైడులు, నెం. NO, $NO_2$ ($NO_2$గా) | 400 | 30 ని॥ ఆన్‌లైన్ శాంప్లింగ్ కోసం లేదా గ్రాబ్ శాంపుల్. |
| 3. | HCL | 50 | 30 ని॥ లేక 1NM$^3$ శాంపుల్ వాల్యూం ఏది ఎక్కువయితే అది. |
| 4. | మొత్తం డయాక్సినులు, ఫురాన్స్‌లు | 0.1 ng TEQ/NM$^3$ (11% $O_2$ వద్ద) | 8 గం॥లు లేదా 5NM$^3$ శాంపిల్ వాల్యూం - ఏది ఎక్కువయితే అది. |
| 5. | పాదరసం, దాని సంయోగ పదార్థాలు | 0.05 | 2 గం॥లు లేదా 1 NM$^3$ శాంపిల్ వాల్యూం - ఏది ఎక్కువైతే అది |

సి.	**పొగగొట్టం ఎత్తు:** నెలమీంచి కనీసం 30 మీటర్ల ఎత్తు వుండాలి. పర్యావరణం (సంరక్షణ) యాక్టు, 1980 ప్రకారం, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు మార్గదర్శకాలు, ఎమిషన్ రెగ్యులేషన్ పార్ట్-3 కు అనుగుణమైన 'జనరల్ పారామీటర్స్'ని మానిటర్ చేసే సౌకర్యాలు, పరికరాలు జోడించి వుండాలి.

**గమనిక:**

ఎ)	ఈ నోటిఫికేషన్ వెలువడుతున్న తేది నుండి రెండేళ్ల లోగా ఇన్సినరేటర్లు పై నియమాలను పాటించేవిగా మారాలి.

బి)	నోటిఫికేషన్ వెలువడుతున్న రెండేళ్లలోగా ఇప్పుడున్న ఇన్సినరేటర్లు, పైన చెప్పినట్టుగా 0.1 ng TEQ/NM$^3$ డియాక్సిన్లు, ఫురాన్లు వుండే ప్రమాణాలకు చేరుకోవాలి.

సి)	పైన చెప్పిన స్థాయిలో దయాక్సిన్లు, ఫురాన్లు వుండేలా, నిర్మితమవుతున్న ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాల్లోని కాప్టివ్ ఇన్సినరేటర్ / ఇన్సినరేషన్ సౌకర్యం నిర్ణీత ప్రమాణాలు కలిగి వుండాలి.

డి)	వాయు ఉద్గారాల నిర్ణీత స్థాయిని (emission limits) సాధించేలా అవసరమయితే, ప్రస్తుత సెండరీ కంబశ్చన్ ఛాంబర్లను, కాలుష్య నియంత్రణ పరికరాలను తిరిగి సవరించాలి.

ఇ)	కాల్చి బూడిద చేయాల్సిన వ్యర్థాలను క్లోరినేటెడ్ డిసిన్‌ఫెక్టంట్లతో కెమికల్ ట్రీటుమెంటు జరపరాదు.

ఎఫ్)	బయో-మెడికల్ వ్యర్థాలు కాల్చగా వచ్చే బూడిదను ఉమ్మడి హానికారక వ్యర్థాల ట్రీటుమెంటు, నిర్మూలన కేంద్రానికే

పంపించాలి. ఒకవేళ, ఇన్సినరేషన్ బూడిదలో విషపూరిత లోహాలు హజార్డస్ వేస్ట్ (మేనేజిమెంటు అండ్ హాండ్లింగ్ అండ్ ట్రాన్స్‌బౌండరీ మూవ్‌మెంటు) రూల్స్, 2008లో నిర్దేశించిన రెగ్యులేటరీ పరిమాణాల్లో వున్నట్టయితే దాన్ని మున్సిపల్ లాండ్‌ఫిల్‌కు పంపించవచ్చు.

జి) సల్ఫర్ తక్కువగా వున్న ఇంధనాలు – లైట్ డీజిల్ ఆయిల్, లో–సల్ఫర్ హెవీ స్టాక్ డీజిల్, కంప్రెస్డ్ నాచురల్ గ్యాస్, ద్రవీకృత నాచురల్ గ్యాస్ / పెట్రోలియం గ్యాసులనే ఇన్సినరేటర్‌లో వాడాలి.

హెచ్) అనుభవదారు లేదా ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ – మూడు నెలల కొకసారి చిమ్నీ గొట్టం వాయువులను (ఇన్సినరేటర్ సరైన సామర్థ్యంతో పని చేస్తున్నప్పుడు) పర్యావరణం (పరిరక్షణ) యాక్టు (1986 కింద అనుమతి పొందిన లాబోరేటరీ ద్వారా తనిఖీ చేయించాలి. ఆ విశ్లేషణ రికార్డులను సంబంధిత పై అధికారికి పంపించాలి. డయాక్సిన్లు, ఫురాన్ల విషయంలో తనిఖీ సంవత్సరానికొక్కసారి చేయించాలి.

ఐ) అనుభవదారు లేదా ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల కేంద్రం ఆపరేటర్ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి / నియంత్రణ కమిటీలు నిర్దేశించే పారామీటర్ల కోసం నిరంతర ఉద్గారాల పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి / నియంత్రణ కమిటీ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సర్వర్లకు సదరు డేటాను రియల్ టైం ప్రసారం చేయాలి.

జె) తనిఖీ చేసిన అన్ని విలువలను డ్రైబేసిస్ మీద 11% ఆక్సిజన్‌కు సవరించాలి.

కె) స్లాగులో, అడుగు బూడిదలో 'టోటల్ ఆర్గానిక్ కార్బన్' 3% కన్నా తక్కువ వుండేలా లేదా మంట రగిలినాక వాటి నష్టం పొడి బరువులో 5% కన్నా తక్కువ వుండేలా ఇన్సినరేటర్లు (కంబశ్చన్ ఛాంబర్లు) సరైన ఉష్ణోగ్రత, నిలుపుదల సమయం, అల్ల కల్లోలాలతో పనిచేయాలి.

ఎల్) అనుభవదారు లేదా ఉమ్మడి వ్యర్థాల ఇన్సినరేటర్ ఆపరేటర్ $CO_2$, $CO$, $O_2$ లను కొలిచేందుకు కంబశ్చన్ గ్యాస్ అనలైజర్లు వాడాలి.

**2. ప్లాస్మా పైరోలైసిస్ / గ్యాసిఫికేషన్** ద్వారా వ్యర్థాల్ని వదిలించుకునే పని, ఎమిషన్ ప్రమాణాలు:

**ఎ. పని (ఆపరేటింగ్) ప్రమాణాలు:**

ప్లాస్మా పైరోలైసిస్ / గ్యాసిఫికేషన్ ఆపరేటర్లు దిగువ సూచించిన పని, ఉద్గారాల (ఎమిషన్) ప్రమాణాలు పాటించాలి.

1) దహన క్రియ సామర్థ్యం (CE) కనీసం 99.99% వుండాలి.

2) దహన క్రియ సామర్థ్యాన్ని కింది విధంగా లెక్క గడతారు –

$$CE = \frac{\% CO_2}{\% CO_2 + \% CO} \times 100$$

3) కంబశ్చన్ ఛాంబర్‌లో ప్లాస్మా గ్యాసిఫికేషన్ తర్వాత ఉష్ణోగ్రత $1050 \pm 50^{O}C$, వాయువు నిలచివుండే సమయం కనీసం 2 సెకండ్లుగా, పొగగొట్టం విడుదలలో కనిష్టంగా ఆక్సిజన్ 3% ఉండాలి.

4) పొగ గొట్టం ఎత్తు భూ తలం నుండి కనీసం 30 మీటర్ల ఎత్తు వుండాలి. పర్యావరణ (పరిరక్షణ) యాక్టు, 1986 ప్రకారం, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు మార్గదర్శకాలు, ఎమిషన్ రెగ్యులేషన్ పార్ట్–3 కి అనుగుణమైన 'జనరల్ పారామీటర్స్'ని మానిటర్ చేసే సౌకర్యాలు, పరికరాలు జోడించి వుండాలి.

**బి. గాలి ఎమిషన్ ప్రమాణాలు, గాలి కాలుష్య నియంత్రణ చర్యలు:**

1) ఈ షెడ్యూల్‌లోని క్రమ సంఖ్య. 1లో సూచించినట్టుగా ఇన్సినరేటర్ ఎమిషన్ ప్రమాణాలు ప్లాస్మా పైరోలైసిస్ / గ్యాసిఫికేషన్‌కు కూడా వర్తిస్తాయి.

2) పైన సూచించిన ఎమిషన్ లిమిట్స్ సాధించేలా ప్లాస్మా పైరోలైసిస్ / గ్యాసిఫికేషన్‌కు సరైన కాలుష్య నియంత్రణ పరికరాలు అమర్చాలి.

3) ప్లాస్మా పైరోలైసిస్ / గ్యాసిఫికేషన్ ద్వారా ట్రీటు చేయాల్సిన వ్యర్థాలను క్లోరినేటెడ్ క్రిమి సంహారక రసాయనాలతో ట్రీట్ చేయగూడదు. సిస్టంలో క్లోరినేటెడ్ ప్లాస్టిక్కులను సైతం ట్రీట్ చేయగూడదు.

**సి. యాష్, విట్రిఫైడ్ పదార్థాల పారవేత:** యాష్, విట్రిఫైడ్ పదార్థాలు వంటి ప్లాస్మా పైరోలైసిస్ / గ్యాసిఫికేషన్ ద్వారా ఉత్పత్తయిన వ్యర్థాలను, ఒకవేళ వాటిలోని మూలకాలు షెడ్యూల్-2లో నిర్దేశించిన పరిమితులు దాటినట్టయితే, హజార్డస్ వేస్ట్ (మేనేజిమెంటు, హాండ్లింగు, ట్రాన్స్ బౌండరీ మూవ్‌మెంటు) రూల్స్) 2008 అనుసరించి, లేదా పర్యావరణం (పరిరక్షణ) యాక్టు, 1986 ననుసరించి, (ఏది వర్తిస్తే అది), బయట పారబోయాలి.

**3. బయో-మెడికల్ వ్యర్థాల ఆటోక్లేవింగ్ ప్రమాణాలు:**

బయో-మెడికల్ వ్యర్థాలను ట్రీటు చేసేందుకు, డిసిన్‌ఫెక్టింగ్ చేసేందుకు మాత్రమే ఆటోక్లేవును వాడాలి.

1) గ్రావిటీ ఫ్లో ఆటోక్లేవ్ పని చేస్తున్నప్పుడు మెడికల్ వ్యర్థాలు ఈ క్రింది వాటికి గురి కావాలి:

i) నిలుపుదల కాలం, 60 ని॥ల కన్నా తగ్గని ఆటోక్లేవులో ఉష్ణోగ్రత 121$^{O}$C కి తగ్గని ఉష్ణోగ్రత, 15 పౌండ్లు / చ. అంగుళాల పీడనం.

ii) నిలుపుదల కాలం 45 ని॥లకు తగ్గని ఆటోక్లేవులో 135$^{O}$C తగ్గని ఉష్ణోగ్రత, 31 పౌండ్లు / చ. అంగుళాల పీడనం లేదా

iii) నిలుపుదల కాలం 30 ని॥లకు తగ్గని ఆటో క్లేవులో 149$^{O}$Cకి తగ్గని ఉష్ణోగ్రత 52 పౌండ్లు / చ. అంగుళాల పీడనం.

2) వాక్యూం ఆటోక్లేవ్ పని చేస్తున్నప్పుడు, ఆటోక్లేవ్‌లోని గాలినంతా బయటికి పారద్రోలేందుకు, వ్యర్థాలను కనీసం మూడు ప్రీ-వాక్యూం పల్స్‌కు గురి చేయాలి. పాథోజెన్లు విడుదల కాకుండా వుండేందుకు, ప్రీ-వాక్యూం సైకిల్ సమయంలో రిలీజయిన గాలిని HEPA తోనూ, ఆక్టివేటెడ్ కార్బన్ ఫిల్టరేషన్‌తోనూ, స్టీం ట్రీటుమెంటుతోనూ డీ-కంటామినేట్ చేయాలి. వ్యర్థాలను ఈ కింది వాటికి గురి చేయాలి:-

i) నిలుపుదల కాలం 45 ని॥లకు తగ్గని ఆటోక్లేవ్‌లో 121$^{O}$C తగ్గని ఉష్ణోగ్రత, 15 పౌండ్ల / చ. అంగుళాల పీడనం.

ii) నిలుపుదల కాలం 30 ని॥లను తగ్గని ఆటోక్లేవ్‌లో 135$^{O}$C తగ్గని ఉష్ణోగ్రత, 31 పౌండ్లు / చ. అంగుళాల పీడనం.

3) ఆటోక్లేవింగ్ ప్రక్రియ జరుగుతున్నప్పుడు, వివిధ పరికరాల ద్వారా నిర్ణీత సమయం, ఉష్ణోగ్రత, పీడనం చేరినట్టుగా నిర్ధారణ అయితే తప్ప మెడికల్ వ్యర్థాలు సరిగ్గా ట్రీటు అయినట్టుగా భావించరాదు. ఏ కారణం వల్లనైనా నిర్ణీత పరామితులు సాధించకపోతే మొత్తం మెడికల్ వ్యర్థాల కుప్పను మళ్లా ఆటక్లేవింగ్ చేసి సరైన ఉష్ణగ్రత, పీడనం, నిలుపుదల సమయం వచ్చేదాకా వుంచాలి.

4) **ఆపరేషనల్ పరామితులను రికార్డు చేయడం:** ఆటోక్లేవ్ సైకిల్ పొడుగునా నిరంతరం తేదీలు, రోజు, సమయం లోడు

ఐడెంటిఫికేషన్ సంఖ్య, ఆపరేటింగ్ పారా మీటర్లను ఆటోమేటిక్‌గా రికార్డు చేసేవిధంగా ప్రతి ఆటోక్లేవుకు కంప్యూటర్ రికార్డింగ్ డివైసులు అమర్చాలి.

5) **ఆటోక్లేవుల ధ్రువీకరణ పరీక్ష:** ధ్రువీకరణ పరీక్షకోసం నాలుగు బయలాజికల్ ఇండికేటర్ స్ట్రిప్పులను ఉపయోగించాలి. ఒకదాన్ని కంట్రోల్‌గా గది ఉష్ణోగ్రత వద్ద ఉంచాలి, మిగతా మూడింటిని వ్యర్థాలుంచిన మూడు కంటైనర్ల మధ్యన వుంచాలి. బయలాజికల్ ఇండికేటర్లు పెట్టేందుకు కంటైనర్లను తెరిచేటప్పుడు వ్యక్తిగత సంరక్షక సామగ్రి (చేతి తొడుగులు ముఖానికి ముసుగు, ఓవరాల్స్ వంటివి) ధరించాలి. బయలాజికల్ ఇండికేటర్‌లో ఒక కంటైనర్‌నైనా, ఆవిరి చొచ్చుకుపోయేలా, జటిలమైన స్థానంలో – అనగా వ్యర్థాల కుప్ప మధ్య అడుగుభాగాన – ఉంచాలి. అనుభవదారు లేదా ఆపరేటర్ ఈ పరీక్షను వరుసగా మూడుసార్లు జరిపి కనిష్ట ఆపరేటింగ్ కండిషన్లను నిర్వచించుకోవాలి. మూడు వరుస పరీక్షల్లో బయలాజికల్ ఇండికేటర్లు స్ట్రిప్పులు ఏ ఉష్ణోగ్రత, పీడనం, నిలుపుదల సమయం వద్ద సూక్ష్మ జీవాణువులు పూర్తిగా నశిస్తాయో అవే ఆ ఆటోక్లేవు యొక్క కనిష్ట ఆపరేటింగు కండిషన్లుగా నిర్వచించవచ్చు. కనిష్ట ఉష్ణోగ్రత, పీడనం, నిలుపుదల సమయాలను నిర్ధారించుకున్నాక అనుభవదారు లేక బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ మూడు నెలల కొకసారి ఇలాంటి పరీక్షలు జరిపి, వాటిని సంబంధించిన రికార్డులను భద్రపరచాలి.

6) **రోటీన్ పరీక్ష:** నిర్ణీత ఉష్ణోగ్రత వచ్చిందా లేదా అన్నది తెలుసుకునేందుకు నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద రంగు మారే కెమికల్ ఇండికేటర్ స్ట్రిప్ లేదా టేపు ఉపయోగించవచ్చు. వ్యర్థాల కుప్ప అంతర్భాగంలో కావాల్సిన ఉష్ణోగ్రత వచ్చిందా, వ్యర్థాలు సరిగా ఆటోక్లేవు అయినాయా లేదా తెలుసుకునేందుకు వివిధ స్థానాల్లో కెమికల్ స్ట్రిప్పులు వాడాల్సి వుంటుంది. ఒక్కొక్క బ్యాచిని ఆటోక్లేవింగ్ జరిపేటప్పుడు అనుభవదారు లేదా వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ ఈ పరీక్ష నిర్వహించాల్సి వుంటుంది. తత్సంబంధిత రికార్డులను భద్రపరచాలి.

7) **సూక్ష్మ బీజాణువుల పరీక్ష:** ప్రతి ఆటోక్లేవ్ యూనిట్ తన డిజైను సామర్థ్యం మేరకు ఉద్దేశిత బయోలాజికల్ ద్రవ్యరాశి (ఇండికేటర్)ని పూర్తిగా సంహరించాలి. ఆటోక్లేవ్ బయలాజికల్ ఇండికేటర్ జియోబాసిల్ల స్టెరోథర్మోఫైలస్ సూక్ష్మజీవాణువులు – ఈ వయల్స్ లేదా స్పోర్ స్ట్రిప్పులు కనీసం $1 \times 10^6$ జీవాణువులను కలిగివుంటాయి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆటోక్లేవ్ కనిష్ట ఆపరేటింగ్ పరిమితులు – 30 ని॥ల నిలుపుదల కాలం, $121^{O}C$ ఉష్ణోగ్రత, 15 పౌండ్లు/చ. ఇంచు పీడనం కన్నా తగ్గరాదు. అనుభవదారు లేదా బయో–మెడికల్ వ్యర్థల ట్రీటుమెంటు కేంద్ర ఆపరేటర్ కనీసం సంవత్సరానికొక్కసారి పరీక్ష నిర్వహించి, ఆ రికార్డులను భద్రపరచాలి.

**4. మైక్రో వేవింగ్ ప్రమాణాలు:**

1) సైటోటాక్సిన్, హానికారక / రేడియో ధార్మిక వ్యర్థాలకు, కలుషితమైన జంతు కళేబరాలకు, శరీర భాగాలకు, పెద్ద పెద్ద లోహ శకలాలకు మైక్రోవేవింగ్ ట్రీటుమెంటు చేయరాదు.

2) మైక్రోవేవ్ సిస్టం సామర్థ్య పరీక్ష లేదా రొటీన్ పరీక్షలకు లోను కావాలి. సిస్టంలో పని ప్రారంభానికి ముందే సప్లయర్ దాని పనితీరు గ్యారంటీ  ఇవ్వాలి.

3) మైక్రోవేవ్ వ్యవస్థలోని ప్రతి మైక్రోవేవ్ యూనిట్ తన పూర్తి సామర్థ్యం మేరకు ఉద్దేశిత బయలాజికల్ ఇండికేటర్‌ని – అనగా బ్యాక్టీరియా, పాథోజెనిక్ సూక్ష్మజీవులను పూర్తిగా సంహరించాలి. మైక్రోవేవ్ బయలాజికల్ ఇండికేటర్ బాసిల్లస్ అట్రోఫియస్ స్పోర్స్ – ఈ వియల్స్ లేదా స్ట్రిప్స్ ఒక్కొక్కటి కనీసం $1 \times 10^4$ జీవాణువుల్ని కలిగి వుంటాయి. మామూలు ట్రీటుమెంటు సైకిల్ జరుగుతున్నప్పుడు బయలాజికల్ ఇండికేటర్ని వ్యర్థాల మధ్య ఉంచి వ్యర్థాలను ఏ పరిస్థితులకు గురి చేస్తామో ఆ స్థితులను ఎదుర్కొనేటట్టు చేయాలి.

**5. లోతుగా పాతిపెట్టడానికి ప్రమాణాలు:**

1) సుమారు రెండు మీటర్ల లోతువుండే గుంత లేదా కందకాన్ని తవ్వాలి. అందులో సగం వరకు వ్యర్థాలను నింపి, తర్వాత సున్నం, ఆ పిమ్మట మిగిలిన 50 సెం.మీ. లోతును మట్టితో నింపాలి.

2) ఖనన స్థలాలకు పశువులు రాకుండా కట్టుదిట్టం చేయాలి. ఇందుకు గాల్వనైజ్‌డ్ ఐరన్ కవర్లు, వైరు మెష్‌లు ఉపయోగించవచ్చు.

3) ప్రతి సందర్భంలో వ్యర్థాలు నింపిన తర్వాత 10 సెం.మీ. మట్టిపొరను గుంతలో నింపాలి.

4) అంకిత భావంతో కూడిన పర్యవేక్షణలో వ్యర్థాలను పూడ్చి పెట్టాలి.

5) పూడ్చి పెట్టే ప్రదేశంలోకి, సమీపంలోని లోతు తక్కువ బావుల నీరు ఇంకకుండా చూడాలి.

6) గుంతలు జనావాసాలకు దూరంగా వుండాలి; నీటి తావులు, భూగర్భజలాలు కలుషితమవని ప్రదేశాల్లో తవ్వాలి. వరదలు, మట్టికోతలు తాకని స్థలాలై వుండాలి.

7) ఖనన స్థలాలు సంబంధిత అధికారులు అనుమతించినవై ఉండాలి.

8) సంస్థ తన పరిధిలోని అన్ని గుంతల (ఖనన స్థలాల) రికార్డు భద్రపరచాలి.

9) భూగర్భ జలాల పొరలు, పాతిపెట్టే గుంతల అడుగునుండి ఆరు మీటర్ల దిగువన వుండాలి.

**6. కెమికల్ డిసిన్‌ఫెక్షన్ సామర్థ్యం ప్రమాణాలు:**

సూక్ష్మజీవుల సంహారక క్రియ సామర్థ్యం 'Log10 Kill' కు సమానం – కెమికల్ ట్రీటుమెంటు ముందర, తర్వాత టెస్టు సూక్ష్మజీవులు లాగరితమ్స్ సంఖ్యలోని వ్యత్యాసంగా దీన్ని నిర్వచిస్తారు. కెమికల్ ట్రీటుమెంటు విధానాల్లో కెమికల్ డిసిన్‌ఫెక్షన్ పద్ధతులు బాసిల్లస్ సబ్‌టిలిస్ (ATCC 19659) విషయంలో $4\ Log^{10}$ వినాశనాన్ని లేదా అంతకుమించి ఫలితాలు సాధించాలి.

**7) డ్రై–హీట్ స్టెరిలైజేషన్ ప్రమాణాలు:**

మొనదేలి వున్న వ్యర్థాలను డ్రై హీట్ స్టెరిలైజేషన్‌లో $185^{O}C$ కు తగ్గని ఉష్ణోగ్రత వద్ద ట్రీట్ చేయాలి. నిలుపుదల సమయం ఒక్కో సైకిల్‌కు 150 ని॥ల చొప్పున స్టెరిలైజేషన్ కాలం 90 ని॥ల పాటు సాగాలి. పని పరామితులను కొలిచేందుకు ఆటోమేటిక్ రికార్డింగ్ సిస్టం వుండాలి.

**1) మొనదేలిన వస్తువుల స్టెరిలైజేషన్ యూనిట్ ధ్రువీకరణ పరీక్ష:**

ఈ వ్యర్థాల స్టెరిలైజేషన్ యూనిట్ బయలాజికల్ ఇండికేటర్ జియో–బాసిల్లస్ స్టియరోథర్మోఫైలస్ లేదా బాసిల్లస్ అట్రోఫియస్ స్పోర్స్‌ని పూర్తిగా సంహరించాలి; ఇందుకు వాడే వియల్స్ కనీసం $log_{10}6$ జీవాణువులు / మి.లీ. కలిగి వుంటాయి. ఈ పరీక్ష మూడు నెలలకొకసారి నిర్వహించాలి.

**2) రొటీన్ పరీక్ష:**

నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద రంగు మారే కెమికల్ ఇండికేటర్ స్ట్రిప్ లేదా టేప్‌ను ఉపయోగించి నిర్ణీత ఉష్ణోగ్రత చేరుకున్నామా లేదా నిర్ధారించుకొని, మొనదేలిన వ్యర్థాల కుప్ప అంతర్భాగం సరిగ్గా డిసిన్‌ఫెక్టు అయిందా లేదా అనేది ధ్రువపరుచుకునేందుకు పలు స్ట్రిప్పులను వివిధ స్థానాల్లో పెట్టాలి. ఈ పరీక్ష వారానికొకసారి నిర్వహిస్తూ సంబంధిత

రికార్డులు భద్రపరచాలి.

**8. ద్రవ వ్యర్థాల ప్రమాణాలు:**

1) అనుభవదారు ప్రాంగణం నుండి లేదా ఉమ్మడి ట్రీటుమెంటు కేంద్రం ఆపరేటర్ యూనిట్ నుండి ఉత్పత్తయ్యే / ట్రీట్ అయ్యే వ్యర్థ ప్రవాహాలు మురుగు కాలువల్లోకి విడిచే ముందర దిగువ యిచ్చిన పరిమితులకు అనుగుణంగా వుండాలి.

| **పరామితులు** | **గరిష్ట పరిమితులు** |
|---|---|
| $P^H$ | 6,5 – 9.0 |
| తెలియుండే ఘన పదార్థాలు | 100 మి.గ్రా. / లీటర్ |
| ఆయిల్ & గ్రీజు | 10 మి.గ్రా. / లీటర్ |
| బిఓడి | 30 మి.గ్రా. / లీటర్ |
| సిఓడి | 250 మి.గ్రా. / లీటర్ |

2) ఎఫ్లుయంట్ ట్రీటుమెంటు ప్లాంటు నుండి వెలువడే అడుగు బురదను ఇన్సినరేషన్ కోసం బయో–మెడికల్ ట్రీటుమెంటు కేంద్రానికి లేదా బయట పారేసేందుకు హానికారక వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రానికి పంపించాలి.

**షెడ్యూల్ – 3**

**(రూల్ 6, 9(3) చూడండి)**

**సంబంధిత అధికారుల జాబితా, వారి విధులు**

| క్రమ సంఖ్య (1) | అథారిటీ (2) | వారి విధులు, బాధ్యతలు (3) |
|---|---|---|
| 1. | పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం | 1) దేశంలో బయో–మెడికల్ వ్యర్థాల యాజమాన్యంకు సంబంధించి విధానాలు రూపొందించడం, నోటిఫికేషన్లు జారీ చేయడం, రూల్స్‌కు అవసరమయినప్పుడు సవరణలు చేయడం.<br>2) బయో–మెడికల్ వ్యర్థాల యాజమాన్యానికి సంబంధించి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు / కాలుష్య నియంత్రణ కమిటీలు చేపట్టే శిక్షణ, అవగాహనా కార్యక్రమాలకు ఆర్థికంగా సాయపడటం.<br>3) ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాల స్థాపనకు, ఉన్నవాటిని ఆధునీకరించడానికి ఆర్థిక సహకారమందించడం.<br>4) బయో–మెడికల్ వ్యర్థాలు, అంతకుముందు తెలియకుండా పారేసిన వ్యర్థాలు, కొత్తరకం పరికరాల నుండి వచ్చే వ్యర్థాల మూలంగా పర్యావరణానికి, ప్రజా రోగ్యానికి జరగబోయే హాని గురించి పరిశోధన, మూల్యాంకన కార్యక్రమాలను చేపట్టడం. |

| | | |
|---|---|---|
| | | 5) నియమాల అమలుకు మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం.<br><br>6) సంబంధిత అధికారుల ఉత్తర్వుకు వ్యతిరేకంగా ఫారం-5లో దాఖలైన అప్పీళ్ళు విచారించి నిర్ణయాలు చేయడం.<br><br>7) ట్రైనర్లకు, ట్రైనింగుకు స్టాండర్డ్ మాన్యువల్ అభివృద్ధి చేయడం<br><br>8) షెడ్యూల్-1లో ఉదహరించినవి కాక, బయో-మెడికల్ వ్యర్థాల కొత్తరకం ట్రీటుమెంటు సాంకేతికతకు సంబంధించి ప్రమాణాలు, ఆపరేటింగ్ పరామితులు ప్రకటించడం. |
| 2. | కేంద్ర / రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, కేంద్ర పశుసంవర్ధక, పశువైద్య మంత్రిత్వ శాఖ, లేదా రాష్ట్ర పశుసంవర్ధక, పశువైద్య శాఖ. | 1) బయో-మెడికల్ వ్యర్థాల యాజమాన్యానికి సంబంధిత అథారిటీ నుండి ఆథరైజేషన్ తీసుకునేలా షరతు విధిస్తూ ఆరోగ్య కేంద్రాలకు, నర్సింగ్ హోంలకు, పశువైద్యశాలలకు లైసెన్సు మంజూరు చేయడం.<br><br>2) ఆరోగ్య సంరక్షక కేంద్రాలు, నర్సింగ్ హోంలు, పశు వైద్యశాలలు - ఆథరైజేషన్ షరతులను గానీ, ఈ నియమనిబంధనల్లోని అంశాలను గానీ ఉల్లంఘించిన సందర్భాల్లో ఆ సంస్థలకు లైసెన్సును తిరస్కరించడం, లేదా కాన్సిల్ చేయడం.<br><br>3) బయో-మెడికల్ వ్యర్థాల ఉత్పత్తి, ట్రీటుమెంటు, డిస్పోజల్‌కు సంబంధించి రిజిస్టర్డ్ ఆరోగ్య కేంద్రాల జాబితాను ప్రచురించడం.<br><br>4) బయో-మెడికల్ వ్యర్థాలు, గతంలో తెలియకుండా పారేసిన వ్యర్థాల మూలంగా పర్యావరణానికి, ప్రజారోగ్యానికి కలగబోయే ముప్పు గురించి పరిశోధన, మూల్యాంకన కార్యక్రమాలను చేపట్టడం,<br><br>5) బయో-మెడికల్ వ్యర్థాల గురించి ఆరోగ్య కేంద్రాల సిబ్బందికి, మున్సిపల్ కార్మికులకు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు ఏర్పాటు చేసే శిక్షణ కార్యక్రమాలకు సహకరిస్తూ మండళ్లతో సమన్వయం కావడం.<br><br>6) బయ-మెడికల్ వ్యర్థాల యాజమాన్యానికి కొత్త టెక్నాలజీల అభివృద్ధిని పర్యవేక్షించేందుకు జాతీయ/రాష్ట్ర స్థాయి ఎక్స్‌పర్ట్ కమిటీలను ఏర్పాటు చేయడం. |

| | | |
|---|---|---|
| | | 7) బయో–మెడికల్ వ్యర్థాల యాజమాన్య సంబంధిత కార్యక్రమాల మీద రెగ్యులేటరీ అథారిటీలకు, ఆరోగ్య కేంద్రాలకు శిక్షణ క్లాసులు నిర్వహించడం లేదా స్పాన్సర్ చేయడం.<br><br>6) నిర్ణీత కాల పరిమితి లోపల (రూల్–13) కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డుకు వార్షిక నివేదిక పంపించడం. |
| 3. | రక్షణ మంత్రిత్వ శాఖ | 1) ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆరోగ్య కేంద్రాలకు, ఉమ్మడి బయో–మెడికల్ ట్రీటుమెంటు కేంద్రాలకు ఆథరైజేషన్ మంజూరు చేయడం, రెన్యువల్ చేయడం (రూల్–9).<br><br>2) రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు / కాలుష్య నియంత్రణ కమిటీలు, కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు లేదా పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతో కలిసి సంయుక్తంగా ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆరోగ్య కేంద్రాల, ట్రీటుమెంటు కేంద్రాల అధికారులకు ట్రైనింగ్ కోర్సులు నిర్వహించడం.<br><br>3) అనుభవదారుల, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆరోగ్య కేంద్రాలు ఉత్పత్తి చేసే బయో–మెడికల్ వ్యర్థాల జాబితాను ప్రచురించడం.<br><br>4) నియమాల అమలుకోసం అడ్వైజరీ కమిటీని నియమించడం.<br><br>5) అడ్వైజరీ కమిటీల ద్వారా (రూల్–11) ఆర్మ్‌డ్ ఫోర్సెస్ ఆరోగ్య కేంద్రాల నుండి బయో–మెడికల్ వ్యర్థాల ఉత్పత్తినీ, యాజమాన్యాన్నీ సమీక్షించడం.<br><br>6) నిర్ణీత కాల పరిమితి లోపల (రూల్ 13) కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డుకు వార్షిక నివేదిక పంపించడం |
| 4. | కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి | 1) బయో–మెడికల్ వ్యర్థాల యాజమాన్యానికి సంబంధించి మార్గదర్శకాలు రూపొందించి పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు పంపించడం.<br><br>2) బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ గురించి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి / నియంత్రణ కమిటీల కార్యక్రమాలతో సమన్వయం కావడం.<br><br>3) బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణతో సంబంధమున్న అధికారులకు శిక్షణ కోర్సులు నిర్వహించడం |

| | | |
|---|---|---|
| | | 4) బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు, నియంత్రణలో కొత్త టెక్నాలజీలకు ప్రమాణాలు రూపొందించడం, బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు, నియంత్రణకు సంబంధించి నిర్దిష్ట వివరాలు సూచించడం (రూల్–7)<br>5) ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్ర స్థాపనకు ప్రాతిపదిక రూపొందించడం.<br>6) ఆరోగ్య కేంద్రాలను, ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాలను అడపా దడపా తనిఖీ చేస్తూ పర్యవేక్షించడం.<br>7) బయో–మెడికల్ వ్యర్థాల మీద రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన డేటాను విశ్లేషించి, సేకరించిన సమాచారాన్ని వార్షిక నివేదిక రూపంలో తన పరిశీలనలతో సహా పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖకు పంపాలి.<br>8) డైరెక్టర్ జనరల్, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (రూల్–9) ద్వారా నడిచే ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేస్తూ పర్యవేక్షించడం.<br>9) బయో–మెడికల్ వ్యర్థాల గురించిన పరిశోధనలను చేపట్టడం, ప్రోత్సహించడం. |
| 5. | రాష్ట్ర ప్రభుత్వ, కేంద్రపాలిత ప్రాంతాల ఆరోగ్య మంత్రిత్వ శాఖ | 1) ఆరోగ్య కేంద్రాలు, అనుభవదారులు, నియమాలు అమలు పరిచేలా చూడటం.<br>2) బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు తగినన్ని నిధులు అందించడం.<br>3) ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ చర్యలకు అవసరమైన ట్రీటుమెంటు పరికరాలు, వినియోగ సామగ్రి సమకూర్చడం.<br>4) జిల్లాల్లో బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణకు డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు లేదా అడిషనల్ డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అడ్వైజరీ కమిటీలు నియమించడం.<br>5) ఈ నియమాలు అమలు పర్చడంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి / నియంత్రణ కమిటీలకు సలహాలు, సూచనలు ఇవ్వడం<br>6) అడ్వైజరీ కమిటీ సిఫార్సులను అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అమలు చేయడం. |

| | | |
|---|---|---|
| 6. | రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండళ్లు లేదా కాలుష్య నియంత్రణ కమిటీలు | 1) బయో–మెడికల్ వ్యర్థాల ఉత్పాదన, ట్రీటుమెంటు, డిస్పోజల్ పై డేటా, అనుభవదారుల జాబితా రూపొందించడం.<br>2) డేటాను సేకరించి, వార్షిక నివేదికతో పాటు దాన్ని నిర్ణీత సమయంలో కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డుకు అంద జేయడం.<br>3) ఈ నియమాల కింద ఆథరైజేషన్‌ను మంజూరు, రెన్యువల్, సస్పెండు కాన్సిల్ చేయడం (రూల్ 7, 8, 10)<br>4) ఆథరైజేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలు, షరతులు సవ్యంగా వర్తించేటట్టు చూడటం.<br>5) ఈ నియమాలను ఉల్లంఘించే ఆరోగ్య కేంద్రాలపై, బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాలపై చర్యలు తీసుకోవడం.<br>6) వ్యర్థాలను వేరు పరచడం, సేకరించడం, నిల్వ చేయడం, రవాణా చేయడం, ట్రీటుమెంటు, బయట పారవేయడం గురించి ఆరోగ్య కేంద్రాల, ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాల సిబ్బందికి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి లేదా కాలుష్య నియంత్రణ కమిటీల ఉద్యోగులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం.<br>7) బయో–మెడికల్ వ్యర్థాల నియంత్రణ గురించి పరిశోధన, ఆచరణాత్మక పరిశోధనలను చేపట్టడం, ప్రోత్సహించడం.<br>8) ఈ నిబంధనల కింద పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ, కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి సూచించే ఇతర కార్యక్రమాలు, విధులు నిర్వహించడం<br>9) అడ్వైజరీ కమిటీ సిఫార్సులను అమలు పరచడం.<br>10) రిజిస్టర్డు లేదా ఆథరైజ్డ్ (లేదా అనుమతి ఇచ్చిన) రీసైక్లర్ల జాబితా ప్రచురించడం.<br>11) రాష్ట్రంలోని ఉమ్మడి బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాల థర్డ్ పార్టీ ఆడిట్‌లు చేపట్టడం, ప్రోత్సహించడం. |
| 7. | మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, స్థానిక సంస్థలు, గ్రామ పంచాయితీలు | 1) కేంద్ర కాలుష్య నియంత్రణ బోర్డు మార్గదర్శకాల ప్రకారం, తమతమ పరిధుల్లోని ప్రాంతాల్లో బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రాలు స్థాపించడానికి అనువైన స్థలాలు ఇవ్వడం. |

| | | |
|---|---|---|
| | | 2) మున్సిపల్ సాలిట్ వేస్ట్ (మేనేజిమెంటు & హాండ్లింగ్) రూల్స్, 2000, లేదా సవరించిన రూల్స్ ప్రకారం ఆరోగ్య కేంద్రాల నుండి ఘనవ్యర్థాలను (బయో-మెడికల్ వ్యర్థాలు కానివి) సేకరించడం.<br>3) ఈ నిబంధనలు ఆదేశించే ఏ ఇతర కార్యక్రమమైనా చేపట్టడం. |

**షెడ్యూల్ - 4**

**(రూల్ 8 (3), (5) చూడండి)**

**పార్ట్ - ఎ**

## బయో-మెడికల్ వ్యర్థాల కంటైనర్లకు / బ్యాగులకు లేబిల్

**సైటోటాక్సిక్ ప్రమాద గుర్తు**



HANDLE WITH CARE




HANDLE WITH CARE

**పార్ట్ - బి**

## బయో-మెడికల్ వ్యర్థాల బ్యాగులు / కంటైనర్ల రవాణాకు లేబిల్

దినం.... నెల....

సంవత్సరం....

ఉత్పత్తి అయిన తేది....

వ్యర్థాల క్యాటగిరి నెంబర్....

వ్యర్థాల పరిమాణం....

పంపుతున్నవారి పేరు, చిరునామా....

ఫోను నెంబరు...

ఫాక్స్ నెంబరు...

సంప్రదించాల్సిన వ్యక్తి

అత్యవసర పరిస్థితిలో వీరిని సంప్రదించండి....

పేరు, చిరునామా

ఫోను నెంబర్

అందుకున్నవారి పేరు, చిరునామా

ఫోన్ నెంబర్....

ఫాక్స్ నెంబర్....

సంప్రదించాల్సిన వ్యక్తి

గమనిక: లేబిల్ కరిగి / చిరిగిపోకూడదు, స్పష్టంగా కనపడాలి.

**ఫారం-1**

**(రూల్ 4(0), 5(1), 15(2) చూడండి)**

## యాక్సిడెంట్ రిపోర్టింగ్

1. ప్రమాదం జరిగిన తేది, సమయం:

2. ప్రమాదం ఎలాంటిది.

3. ప్రమాదానికి దారి తీసిన ఘటనల పరంపర.

4. అధికారులకు వెంటనే తెలియజేశారా:

5. ప్రమాదానికి గురయిన వ్యర్థాలు ఏ రకపువి:

6. పర్యావరణం మానవారోగ్యంపై ప్రమాదం ప్రభావాల మూల్యాంకనం.

7. తీసుకున్న అత్యవసర చర్యలు:

8. ప్రమాదం ప్రభావాన్ని తొలగించేందుకు తీసుకున్న చర్యలు:

9. అలాంటి ప్రమాదం మళ్లా జరగకుండా తీసుకునే చర్యలు:

10. మీ కేంద్రంలో ఎమర్జెన్సీ కంట్రోల్ పాలసీ వుందా? వుంటే దాని వివరాలు:

తేది : ....................... సంతకం : .......................

స్థలం : ....................... హోదా : .......................

**ఫారం - 2**
**(రూల్-10 చూడండి)**

## ఆథరైజేషన్ లేక ఆథరైజేషన్ రెన్యువల్‌కు దరఖాస్తు

(అనుభవదారు / ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం ఆపరేటర్ సమర్పించవల్సిన అప్లికేషన్ నమూనా)

శాసనవిహిత ఉన్నతాధికారి (Prescribed Authority)
రాష్ట్రం / కేంద్రపాలిత ప్రాంతం పేరు)
(చిరునామా)
గారికి

1. దరఖాస్తుదారు వివరాలు:
   1) దరఖాస్తు దారు పేరు
   (పొడి అక్షరాల్లో, పూర్తిగా)

   2) ఆరోగ్య కేంద్రం (Health Care Facility - HCF) లేదా ఉమ్మడి బయో-మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం (Common Bio-Medical Waste Treatment Facility - CBWTF) పేరు

   3) ఉత్తర ప్రత్యుత్తరాల కోసం చిరునామా:

   4) టెలిఫోను నెంబర్, ఫాక్స్ నెంబర్...

   5) ఈ-మెయిల్:

   6) వెబ్‌సైట్ అడ్రస్

2. ఏ కార్యాచరణ కోసం ఆథరైజేషన్ కావాలి:

| **కార్యాచరణ** | **దయచేసి టిక్ చేయండి –** |
|---|---|
| ఉత్పత్తి, వేరు చేయడం | |
| సేకరణ | |
| నిల్వ | |
| ప్యాకేజింగ్ | |
| స్వీకరణ | |
| రవాణా | |
| ట్రీటుమెంటు / ప్రాసెసింగ్ / మార్పిడి | |
| రీసైక్లింగ్ | |
| విరగడ చేయడం / నిర్మూలించడం | |
| ఉపయోగం | |
| అమ్మకానికి, మార్పిడికి ఆఫర్ చేయడం | |
| ఇంకా ఇతర వ్యవహారాలు | |

3. కొత్తగా ఆథరైజేషన్ ☐, ఆథరైజేషన్ రెన్యువల్ ☐, కోసం దరఖాస్తు (ఏది వర్తిస్తుందో అక్కడ టిక్ చేయండి)

1) CTO/CTE కోసం దరఖాస్తు చేసింది ఔను / కాదు

2) రెన్యువల్ కోసమైతే గత ఆథరైజేషన్ నెంబర్, తేదీ:

----------------------------

3) అనుమతుల స్థితి:

ఎ) వాటర్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్) యాక్టు, 1974 పరిధిలోని

----------------------------

బి) ఎయిర్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్) యాక్టు, 1981 పరిధిలోని

----------------------------

4. 1) ఆరోగ్య కేంద్రం (HCF) లేదా బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం (CBWTF) పేరు, చిరునామా:

2) ఆరోగ్యకేంద్రం లేక బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం GPS కో–ఆర్డినేట్లు:

5. ఆరోగ్య కేంద్రం లేదా బయో–మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం వివరాలు:

1) ఆరోగ్య కేంద్రంలోని పడకల సంఖ్య:

2) నెలలో ఎంతమంది రోగులకు చికిత్స చేస్తారు:

3) బయో మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం పరిధిలో ఎన్ని ఆరోగ్య కేంద్రాలున్నాయి:

4) బయో మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం పరిధిలో మొత్తం ఎన్ని పడకలు:

5) బయో మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రం డిస్పోజల్ సామర్థ్యం: ..... కి.గ్రా./ ఒకరోజు

6) బయో మెడికల్ వ్యర్థాల ట్రీటుమెంటు కేంద్రంలో ట్రీటుమెంటు తర్వాత డిస్పోజ్ అయ్యే వ్యర్థాల పరిమాణం: కి.గ్రా./ రోజు

7) బయో మెడికల్ వ్యర్థాల కేంద్రం పరిధిలోని వైశాల్యం లేదా దూరం: .............
(బయో మెడికల్ వ్యర్థాల కేంద్రం పరిధిలోని వైశాల్యం చూపే మ్యాపును GPS లొకేషన్స్‌తో సహా – దయచేసి జత చేయండి).

8) స్వీకరించిన / ట్రీటు చేసిన, డిస్పోజ్ చేసిన బయో–మెడికల్ వ్యర్థాల పరిమాణం:

| క్యాటగిరి | వ్యర్థాల రకం | ఉత్పత్తి అయిన లేక సేకరించిన పరిమాణం, కి.గ్రా./రోజు | ట్రీటుమెంటు & డిస్పోజల్ (షెడ్యూల్–1 చూడండి) |
|---|---|---|---|
| **(1)** | **(2)** | **(3)** | **(4)** |
| పసుపు | ఎ) మానవ శారీరక వ్యర్థాలు<br>బి) జంతువుల శరీర భాగాల వ్యర్థాలు<br>సి) ఘన వ్యర్థాలు<br>డి) కాలావధి దాటిన / పారేయాల్సిన మందులు<br>ఇ) రసాయనిక ఘన వ్యర్థాలు<br>ఎఫ్) రసాయనిక ద్రవరూప వ్యర్థాలు<br>జి) రక్తం, శరీర స్రావాలు అంటిన లెనిన్, పరుపులు, దుప్పట్లు<br>హెచ్) మైక్రోబయాలజీ, బయో–టెక్నాలజీ ఇతర లాబొరేటరీ వ్యర్థాలు | | |
| ఎరుపురంగు | కాలుష్యపూరితమైన వ్యర్థాలు (పునర్వినియోగానికి పనికొచ్చేవి) | | |
| తెల్లని, పారదర్శకమైనది | మొనదేలిన లోహ పదార్థ వ్యర్థాలు | | |
| నీలిరంగు | గాజు సంబంధమైనవి (గ్లాస్ వేర్)<br>దేహంలో జొప్పించే లోహ వస్తువులు | | |

6. బయో–మెడికల్ వ్యర్థాల్ని నియంత్రించే ఏర్పాట్లు గురించిన సంక్షిప్త వివరణ: (వివరాలు జతపర్చండి)

1) బయో–మెడికల్ వ్యర్థాల రవాణా తీరు (ఏదైనా వాహనము)

2) ట్రీటుమెంటు ఎక్విప్‌మెంటు వివరాలు (ఒక్కో యూనిట్ నెంబర్, రకం, సామర్థ్యం సహా)

| | **యూనిట్ల సంఖ్య** | **ఒక్కో యూనిట్ కెపాసిటి** |
|---|---|---|
| ఇన్సినరేటర్లు | : | |
| ప్లాస్మా పైరోలైసిస్ | : | |
| ఆటోక్లేవులు: | | |
| మైక్రోవేవు: | | |
| హైడ్రోక్లేవు: | | |
| ష్రెడ్డర్: | | |
| నీడిల్ టిప్‌కట్టర్ / డిస్ట్రాయర్ | | |
| మొనదేలిన వస్తువుల్ని పాతిపెట్టే కాంక్రీటు గొయ్యి: | | |
| లోతుగా పూడ్చే గోతులు | | |
| కెమికల్ డిసిన్‌ఫెక్షన్: | | |
| ఏదైనా ఇతర ట్రీటుమెంటు ఎక్విప్‌మెంటు: | | |

7. బయో-మెడికల్ వ్యర్థాల కేంద్రం ఆగంతుక ప్రణాళిక (కంటింజెన్సీప్లాన్) డాక్యుమెంటును జత చేయండి.

8. గత ఆథరైజేషన్ కాలంలో ఏవైనా ఆదేశాలు, నోటీసులు, చట్టబద్ధమైన చర్యలు తీసుకుని వుంటే ఆ వివరాలు

9. డిక్లరేషన్

పైన యిచ్చిన వాంగ్మూలం, తెలియజేసిన సమాచారం నాకు తెలిసినంత, విశ్వాసమున్నంత మేరకు వాస్తవమనీ, నేను ఏ విషయమూ దాచలేదనీ ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

ఈ నియమ నిబంధనలకు సంబంధించి మరింత సమాచారం శాసనవిహిత ఉన్నతాధికారి కోరితే అందించగలననీ, అధికారి విధించే ఏ షరతులనైనా పాటిస్తాననీ ఇందుమూలంగా వాగ్దానం చేస్తున్నాను.

తేది : ................................ దరఖాస్తుదారు సంతకం

స్థలం : ................................ దరఖాస్తుదారు హోదా

**ఫారం-3**

**(రూల్-10 చూడండి)**

## ఆథరైజేషన్

(బయో-మెడికల్ వ్యర్థాల ఉత్పాదన, సేకరణ, స్వీకరణ, ట్రీటుమెంటు, నిల్వ రవాణా, డిస్పోజల్ కేంద్రాన్ని నడిపేందుకు ఆథరైజేషన్)

1. ఆథరైజేషన్ ఫైల్ నంబరు, జారీ చేసిన తేది ............................

2. M/s ............................ అనుభవదారు లేదా ............................వద్ద స్థాపించిన కేంద్రం ఆపరేటర్ కింద ఉదహరించిన పనులు చేయడానికి ఇందు మూలంగా ఆథరైజేషన్ మంజూరైనది:

| కార్యాచరణ | దయచేసి టిక్ చేయండి |
|---|---|
| ఉత్పాదన, వేరు పర్చడం | |
| సేకరణ | |
| నిల్వ | |
| ప్యాకేజింగ్ | |
| స్వీకరణ | |
| రవాణా | |
| ట్రీటుమెంటు / ప్రాసెసింగ్ / కన్వర్షన్ | |
| రీ-సైక్లింగ్ | |
| విరగడ చేయడం లేదా నిర్మూలనం | |
| ఉపయోగం | |
| అమ్మకానికి, బదిలీకి ఆఫర్ చేయడం | |
| ఇంకేమైనా ఇతర వ్యవహారాలు | |

3. M/s ............................ ని, దిగువయిచ్చిన సామర్థ్యంతో బయో-మెడికల్ వ్యర్థాలను నియంత్రించేందుకు ఇందుమూలంగా ఆథరైజ్ చేయడం జరుగుతున్నది.

1) ఆరోగ్య కేంద్రంలో మొత్తం పడకల సంఖ్య:

2) ఉ. బ. మె. వ్య. కేంద్రం పరిధిలోని ఆరోగ్య కేంద్రాల సంఖ్య:

3) ట్రీటుమెంటు, డిస్పోజల్ వ్యవస్థాపక కెపాసిటి: .......... కి.గ్రా. / రోజు

4) ఉ. బ.మె. వ్య. కేంద్రం పరిధి – వైశాల్యం, దూరం...........................

5) నియంత్రించే, ట్రీట్ చేసే, డిస్పోజ్ చేసే బ.మె.వ్య. పరిమాణం:

| **వ్యర్థాల క్యాటగిరి** | **నియంత్రణకు అనుమతించిన పరిమాణం** |
|---|---|
| పసుపురంగు | |
| ఎరుపురంగు | |
| తెల్లని పారదర్శకం | |
| నీలిరంగు | |

4. ఈ ఆథరైజేషన్ జారీ తేదీ నుండి .......................... సం॥లవరకు చెల్లుబాటులో వుంటుంది.

5) పర్యావరణం (పరిరక్షణ) యాక్టు, 1986 నియమాల ప్రకారం కాలానుగుణంగా నిర్దేశితమయ్యే ఇతర షరతులు, కింద ఉదహరించిన షరతులు ఈ ఆథరైజేషన్‌కు వర్తిస్తాయి.

తేది: ........... సంతకం: ..............

స్థలం: ............ హెూదా: ...............

**# ఆథరైజేషన్ నియమ నిబంధనలు (షరతులు) :**

1. పర్యావరణ (పరిరక్షణ) యాక్టు, 1986లోని అంశాలకు, తత్సంబంధిత నియమ నిబంధనలకు ఆథరైజేషన్ విధేయంగా వుండాలి.
2. సంబంధిత ఉన్నతాధికారి ప్రతినిధి అడిగినప్పుడు ఈ ఆథరైజేషన్ / దీని రెన్యువల్‌ను తనిఖీ కోసం చూపించాలి.
3. సంబంధిత ఉన్నతాధికారి నుండి ముందస్తు అనుమతి లేకుండా ఆథరైజ్డ్ వ్యక్తి బ.మె. వ్యర్థాలను అద్దెకు, అరువుకు ఇవ్వరాదు, అమ్మరాదు, ఇతరత్రా రవాణా చేయరాదు.
4. ఆథరైజ్డ్ వ్యక్తి తన దరఖాస్తులో పేర్కొన్న సిబ్బంది, పరికరాలు, పని పరిస్థితుల్లో అనధికారిక మార్పులు చేస్తే అతడు ఆథరైజేషన్ నిబంధనలను ఉల్లంఘించిన వాడవుతాడు.
5. తన ట్రీటుమెంటు కేంద్రాన్ని మూసివేయాలనుకున్నప్పుడు ఆథరైజ్డ్ వ్యక్తి సంబంధిత పై అధికారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవడం, నిబంధనలు పాటించడం తప్పనిసరి.

**ఫారం – 4**

**(రూల్ – 13 చూడండి)**

## వార్షిక నివేదిక

(గడచిన సంవత్సరం జనవరి – డిసెంబర్ మధ్య కాలానికిగాను, ప్రతి సంవత్సరం జూన్, 30 తేదీలోగా అనుభవదారు లేదా ఉ .బ.మె. వ్య. కేంద్రం ఆపరేటర్ శాసనరహిత ఉన్నతాధికారికి ఇది సమర్పించాలి)

| క్రమ. సంఖ్య | నిర్దిష్ట అంశాలు | | |
|---|---|---|---|
| 1. | అనుభవదారు వివరాలు | : | |
| | 1)అధీకృత వ్యక్తి పేరు (అనుభవదారు లేక కేంద్రం ఆపరేటర్) | : | |

| | | | |
|---|---|---|---|
| | 2) ఆరోగ్య కేంద్రం లేక బ.మె.వ్య. కేంద్రం పేరు | : | |
| | 3) ఉత్తర ప్రత్యుత్తరాలకు చిరునామా | : | |
| | 4) కేంద్రం చిరునామా | : | |
| | 5) ఫోను నెం. , ఫ్యాక్స్ నెం. | : | |
| | 6) ఈ–మెయిల్ ఐడి | : | |
| | 7) వెబ్‌సైట్ యూనివర్సల్ రిసోర్స్ లొకేటర్ | | |
| | 8) ఆరోగ్య కేంద్రం, బ.మె. వ్య. కేంద్రం జియో పొజిషనింగ్ కో–ఆర్డినేట్లు | : | |
| | 9) ఆ. కేంద్రం, బ. మె. వ్య. కేంద్రం (యాజమాన్యం (వోనర్‌షిప్) | : | రాష్ట్ర ప్రభుత్వం / ప్రైవేటు / ప్రభుత్వ భాగస్వామ్యం– లేక ఇతరమైనది) |
| | 10) బయో మెడికల్ వ్యర్థాల (యాజమాన్యం & నియంత్రణ) రూల్స్ కింద ఆథరైజేషన్ స్థాయి | | ఆథరైజేషన్ .......... నెం. ................... వరకు చెల్లుతుంది. |
| | 11) వాటర్ యాక్టు, ఎయిర్ యాక్టు ప్రకారం అనుమతుల స్థాయి | | ......... వరకు చెల్లుతుంది. |
| 2. | ఏ రకపు ఆరోగ్య కేంద్రం | | |
| | 1) పడకలున్న ఆసుపత్రి | : | పడకల సంఖ్య |
| | 2) పడకలు లేని ఆసుపత్రి (క్లినిక్, బ్లడ్ బ్యాంకు, క్లినికల్ లాబ్, లేదా రీసెర్చి లాబ్ లేదా పశువైద్యశాల, లేదా ఇంకేదైనా...) | : | |
| | 3) లైసెన్సు నెంబర్, దాని ఎక్స్‌పైరీ తేది | : | |
| 3. | ఉ.బ.మె. వ్య. కేంద్రం వివరాలు | | |
| | 1) కేంద్రం పరిధిలోని ఆరోగ్య కేంద్రాల సంఖ్య | : | |
| | 2) కేంద్రం పరిధిలో వచ్చే పడకల సంఖ్య | : | |
| | 3) బ.మె. వ్య. కేంద్రం సామర్థ్యం | : | కి.గ్రా. / రోజు |
| | 4) కేంద్రం డిస్పోజ్ చేసే బ.మె. వ్య. పరిమాణం | : | ........... కి. గ్రా. / రోజు |
| 4. | ఉత్పాదన లేదా నిర్మూలన అయ్యే వ్యర్థాల రాశి కి.గ్రా. ల్లో (సరాసరి నెలకు) : | | పసుపు రంగు క్యాటగిరి: |
| | | | ఎరుపు క్యాటగిరి : |
| | | | తెలుపు క్యాటగిరి : |
| | | | నీలం క్యాటగిరి : |
| | | | సాధారణ ఘన వ్యర్థాలు : |
| 5 | నిల్వ, ట్రీటుమెంటు, రవాణా, ప్రాసెసింగ్, డిస్పోజల్ సౌకర్యాల వివరాలు | | |
| | 1) ఆన్–సైట్ స్టోరేజి సౌకర్యం వివరాలు | : | సైజు : |
| | | | సామర్థ్యం : |
| | | | ఆన్–సైట్ స్టోరేజి పద్ధతి : (శీతల గిడ్డంగి లేక ఇతంమా) |

| | | | |
|---|---|---|---|
| | 2) డిస్పోజల్ (నిర్మూలన) సౌకర్యాలు | : | ఏ రకం ట్రీట్‌మెంట్ పరికరం / యూనిట్ల సంఖ్య / సామర్థ్యం కి.గ్రా./ రోజు / ట్రీట్ చేసిన / డిస్పోజ్ చేసిన పరిమాణం కి.గ్రా. / సం॥<br>ఇన్సిరేటర్లు<br>ప్లాస్మాపైరోలైసిస్<br>ఆటోక్లేవులు<br>మైక్రోవేవ్<br>హైడ్రోక్లేవ్<br>ష్రెడ్డర్<br>నీడిల్ టిప్<br>కట్టర్ / డిస్ట్రాయర్<br>షార్ప్ లోహాలు –<br>పూడ్చే కాంక్రీటు గోతులు<br>పాతిపెట్టే గోతులు<br>కెమికల్ డిసిన్‌ఫెక్షన్<br>ఇతర ట్రీటుమెంటు పరికరాలు |
| | 3) ట్రీటుమెంటు తర్వాత పునర్వినియోగ వ్యర్థాలను అధీకృత రీ–సైక్లర్లకు అమ్మిన రాశి కి.గ్రా./ సం॥. | | ఎరుపురంగు క్యాటగిరి (ప్లాస్టిక్, గ్లాసు మొ॥ వి) |
| | 4) బయో–మెడికల్ వ్యర్థాలను సేకరించేందుకు, బట్వాడా చేసేందుకుపయోగించే వాహనాల సంఖ్య | | |
| | 5) వ్యర్థాల ట్రీటుమెంటు జరుగుతున్నప్పుడు ఉత్పత్తయ్యే, డిస్పోజ్ అయ్యే ఇన్సినరేషన్ బూడిద, ETP బురద – వివరాలు – కి.గ్రా. / సం॥ | | ఉత్పత్తి అయిన రాశి / ఎక్కడ పారబోశారు<br>ఇన్సినరేషన్ బూడిద<br>ETP బురద |
| | 6) వ్యర్థాలను డిస్పోజ్ చేసే ఉ.బ.మె. వ్య. కేంద్రం ఆపరేటర్ పేరు | | |
| | 7) బ.మె. వ్యర్థాలను ఇవ్వని ఆరోగ్య కేంద్రాల జాబితా | | |
| 6. | నీకు బ.మె. వ్య. మేనేజిమెంటు కమిటీ వుందా? ఉంటే రిపోర్టింగ్ పీరియడ్ కాలంలో జరిగిన మీటింగుల మినిట్స్ జత పరచండి. | | |
| 7. | బ.మె. వ్య. మీద నిర్వహించిన శిక్షణ వివరాలు | | |
| | 1) బ.మె. వ్య. నియంత్రణపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల సంఖ్య | | |

| | | | |
|---|---|---|---|
| | 2) శిక్షణ పొందిన సిబ్బంది సంఖ్య | : | |
| | 3) చేరినప్పుడే శిక్షణ పొందిన ఉద్యోగుల సంఖ్య | : | |
| | 4) ఇంతవరకూ శిక్షణ పొందని ఉద్యోగుల సంఖ్య | : | |
| | 5) శిక్షణ కోసం ప్రామాణిక మాన్యువల్ వుందా లేదా? | : | |
| | 6) ఏదైనా ఇతర సమాచారం | : | |
| 8. | సంవత్సరంలో జరిగిన ప్రమాదాల వివరాలు | : | |
| | 1) సంబంధించిన ప్రమాదాల సంఖ్య | : | |
| | 2) బాధిత వ్యక్తుల సంఖ్య | : | |
| | 3) దిద్దుబాటు పరిహార చర్యలు<br>(తీసుకుంటే వాటి వివరాలు) | : | |
| | 4) ఎవరైనా మృతి చెందారా? వారి వివరాలు | : | |
| 9. | ఇన్సినరేటర్‌లో గాలి కాలుష్య ప్రమాణాలు సాధిస్తున్నారా? గత సంవత్సరం సాధించని సందర్భాలెన్ని?<br>ఏర్పాటు చేసిన కంటిన్యువస్ ఆన్-లైన్ ఎమిషన్ మానిటరింగ్ సిస్టమ్స్ వివరాలు | | |
| 10. | ఉత్పత్తయ్యే ద్రవ వ్యర్థాలు, వాటి ట్రీటుమెంటు విధానాలు. సంవత్సరంలో ఎన్నిసార్లు ప్రమాణాలు సాధించలేక పోయారు? | | |
| 11. | డిసెన్‌ఫెక్షన్ విధానం, లేక స్టెరిలైజేషన్ Log4 ప్రమాణాల మేరకు ఉన్నాయా? సంవత్సరంలో ఎన్నిసార్లు ప్రమాణాలు సాధించలేకపోయారు? | | |
| 12. | సంబంధిత సమాచారం ఇంకేదైనా | : | (ఇన్సినరేటర్‌కు అమర్చిన ఎయిర్ పొల్యూషన్ కంట్రోల్ డివైసులు |

పై నివేదిక దిగువ సూచించిన కాలానిదని ధ్రువీకరించడమైనది.

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

..........................................................................................................................

తేది: సంస్థ ముఖ్య అధికారి

స్థలం: పేరు, సంతకం

## ఫారం - 5
## (రూల్-16 చూడండి)

**సంబంధిత ఉన్నతాధికారి జారీ చేసిన ఉత్తరువుకు వ్యతిరేకంగా అప్పీలు చేసుకునే దరఖాస్తు నమూనా.**

1. అప్పీలు కోసం దరఖాస్తు చేసుకుంటున్న వ్యక్తి పేరు, చిరునామా:
2. ఎవరికి వ్యతిరేకంగానైతే అప్పీలు చేయడం జరగుతున్నదో ఆ ఉన్నతాధికారి పేరు, చిరునామా, ఉత్తరువు నెంబర్, తేదీ. (ధ్రువీకరించిన ఉత్తరువు నకలు ప్రతి జతపర్చండి)
3. అప్పీలు ఎందుకు చేస్తున్నారో దాని ప్రాతిపదిక:
4. వ్యతిరేకంగా అప్పీలు చేస్తున్న పారాగ్రాఫు 2లో ప్రస్తావించిన ఉత్తరువు కాక, జతపరుస్తున్న ఇతరాల జాబితా:

తేది: సంతకం....

పేరు, చిరునామా....

[F. No. 3-1/2000-HSMD]

(విశ్వనాథ్ సిన్హా)
సంయుక్త కార్యదర్శి, భారత ప్రభుత్వం